# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | మంగళవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 258 | జూలై 23, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు

### రూ.పది వేల కోట్లు కేటాయించండి..



- జల్ జీవన్ మిషన్ నిధులు విడుదల చేయండి..
- గ్యాస్ సబ్సిడీ ఓఎంసీలకు ముందుగానే చెల్లించే అవకాశం కల్పించండి.
- పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి...
- కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, హర్ దీప్ సింగ్ పూరీ, జోషిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



ఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద రూ.పది వేల కోట్లు కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసీ నదిని దేశంలో మరెక్కడ లేని విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు సి.ఆర్.పాటిల్, హర్ దీప్ సింగ్ పూరీ, ప్రహ్లాద్ జోషిలను ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీలో చేరే మురికి నీరును శుద్ధి చేయడం, వరద నీటి కాల్వల నిర్మాణం, స్థాయి పెంపు, మూసీ సుందరీకరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద దక్కన్ పీఠభూమిలోని నదుల పరిరక్షణ, అభివృద్ధికి కేంద్రం యోచిస్తున్నందున మూసీలో కలిసే మురికి నీటి శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు కోట్లు కేటాయించాలని కోరారు. గోదావరి జలాలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లతో నింపేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులకు రూ.6 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు చెరువులను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు తీరడంతో పాటు మూసీ నది పునరుజ్జీవనానికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

### రూ.16,100 కోట్లు అవసరం:

జల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు నిధులు విడుదల చేయాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2019 లెక్కల ప్రకారం జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రంలో 77.60 శాతం ఇళ్లకు నల్లా నీరు అందుతోందని, ఇటీవల తాము చేపట్టిన సర్వేలో 7.85 లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని తేలిందని వివరించారు. ఆ ఇళ్లతో పాటు పీఎంఏవై (అర్బన్), (రూరల్) కింద చేపట్టే ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని, ఇందుకు మొత్తంగా రూ.16,100 కోట్లు అవసరమవుతాయని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. 2019లో జల్‌జీవన్ మిషన్ ప్రారంభించినా నేటి వరకు రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదని, ఈ ఏడాది నుంచి నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

### రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరాలో..

లి తెలంగాణలో రూ.500కే గ్యాస్ సరఫరాకు సంబంధించిన సబ్సిడీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) చెల్లించే సదుపాయాన్ని కల్పించాలని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి పూరీని పార్లమెంట్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తాము ముందుగానే సబ్సిడీ చెల్లిస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని గ్యాస్ ఏజెన్సీలను గతంలోనే కోరినా సానుకూలత వ్యక్తం కాలేదన్నారు. ప్రస్తుతం వినియోగదారులు సిలెండర్‌కు పూర్తిగా డబ్బులు చెల్లించిన తర్వాత సబ్సిడీ అందుతుండడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్లకు చెందిన సబ్సిడీని ముందుగానే ఓఎంసీలకు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి

## రెండో విడత రుణమాఫీకి సిద్ధంగా ఉన్నాం



రెండవ విడత పంట రుణమాఫీ సాధ్యమైనంత త్వరగా అమలు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవ వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు తెలియజేశారు. రుణమాఫీ 2024లో మొదటి విడతగా రూ.లక్ష లోపు రుణాలకు సంబంధించి 11.50 లక్షల కుటుంబాలకు 6098.94 కోట్ల



కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీప దాస్ మున్షీ

## 'సున్నితత్వానికి నా మనసులో స్థానం లేదు'

- హక్కుల కార్యకర్తలకు దీనికి సమాధానం చెప్పాలి
- 'సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో దివ్యాంగ కోటా ఎందుకు?'
- సోషల్ మీడియాలో ఆమెపై నెటిజన్లు విమర్శలు
- ఏమాత్రం వెనక్కి తగ్గని స్మితా



## ఇండియన్ గ్రాడ్యుయేట్లలో సగం మందికి ఉద్యోగ నైపుణ్యాల్లే

### ఆర్థిక సర్వే



దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్ల లోపువారే ఉన్నారని, వారిలో చాలామందికి ఆధునిక ఆర్థిక వ్యవస్థ కు అవసరమైన నైపుణ్యాలు లేవని ఆర్థిక సర్వే 2023-24 స్పష్టం చేసింది. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన యువతలో కేవలం 51.25 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలకు కావాల్సిన నైపుణ్యాలు ఉన్నాయని, మిగిలిన వాళ్లలో ఆ నైపుణ్యాల కొరత కొట్టొచ్చినట్టు కనబడుతోందని ఈ ఆర్థిక సర్వే పేర్కొన్నది.కొత్తగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని బయటికి వస్తున్న ప్రతి ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు ఉద్యోగాలు చేసేందుకు సిద్ధంగా ఉండటంలేదని ఆర్థిక సర్వే వెల్లడించింది. అయితే దశాబ్దం క్రితంతో పోల్చితే ఇప్పుడు పరిస్థితి కొంత మెరుగుపడిందని సర్వే తెలిపింది. పదేళ్ల క్రితం ప్రతి 100 మంది గ్రాడ్యుయేట్లలో కేవలం 34 మందికి మాత్రమే ఉద్యోగ నైపుణ్యాలు ఉండేవని, ఇప్పుడు ఆ శాతం 51.3కు చేరిందని ఆర్థిక సర్వే స్పష్టంచేసింది. అదేవిధంగా దేశంలో నిరుద్యోగిత రేటు కూడా తగ్గుతూ వస్తున్నదని తాజా ఆర్థిక సర్వే తెలియజేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరం కల్లా దేశంలో నిరుద్యోగిత రేటు 3.2 శాతానికి పడిపోయిందని పేర్కొంది. అంతేగాక ఉద్యోగాల్లో యువత, మహిళల భాగస్వామ్యం పెరగిందని, దాంతో గడిచిన ఐదేళ్లలో ఈపీఎఫ్‌వోలో ఖాతాదారులు సంఖ్య రెట్టింపయ్యిందని ఆర్థిక సర్వే వెల్లడించింది.

## నూతన న్యాయ చట్టాలపై ప్రభుత్వ వైఖరి చెప్పాలి

- ప్రభుత్వానికి బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ



## స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సరికాదు

### వికలాంగులకు క్షమాపణ చెప్పాలి




కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగాల్లో వికలాంగుల కోటాపై స్మితా సబర్వాల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రతిభా అనేది ఎవరి సొత్తుకాదు. వైకల్యాలు, శక్తి సామర్థ్యాలు మేధోశక్తిపై ప్రభావం చూపవు. ఓ ఐఎఎస్ అధికారి వికలాంగులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తన స్థాయిని దిగజారుస్తోంది. బ్రెయిలీ లిపిని అందిన లూయిస్ బ్రెయిలీ మొదలుకుని, అనేక మంది సివిల్ సర్వెంట్లు, రాజకీయవేత్తలు, డాక్టర్లు వారి వారి రంగాల్లో తమ శక్తి సామర్థ్యాలను చాటుతూ ఉన్నతస్థాయి సేవలందిస్తున్న వాస్తవం మనకళ్ళముందు ఉందికదా! వికలాంగుల మనోభావాలను దెబ్బతినేలా చేసిన ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

## కేంద్రమంత్రికి సీఎం రేవంత్ స్పెషల్ రిక్వెస్ట్

- రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం..
- సానుకూలంగా స్పందించిన మంత్రి
- ఈ పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి
- గ్యాస్ సిలిండర్ కోసం ప్రభుత్వం వినియోగదారులకు అందిస్తున్న రాయితీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి

# వన మహోత్సవం లో ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలి.

**-మొక్కలను కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలి.**
**-జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశంలో కలెక్టర్ బాదావత్ సంతోష్.**



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 22):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్యక్షతన వన మహోత్సవ సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లా లోని అన్ని విభాగాలకు సంబంధించిన అధికారులు హాజరైన సమీక్షా సమావేశం లో రాష్ట్రప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లా కు నిర్దేశించిన 40 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని జూలై 31 నాటికి పూర్తి చేయాలని ,ప్రతి డిపార్ట్మెంట్ కు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటి వాటికి జియో ట్యాగిం గ్ చేయాలని కలెక్టర్ అధికారులను అదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో వన మహోత్సవం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ జిల్లాలోని అధికారులు, ఆయా శాఖలకు వన మహోత్సవం లో నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు తమ శాఖ ఆధ్వర్యంలో ఎన్ని మొక్కలు నాటారనే విషయాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. అయితే ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా ఎన్ని మొక్కలు నాటారు ? వాటి పరిస్థితి ఎలా ఉంది ? అనే విషయాలను శాఖల వారీగా కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, హాస్టళ్ళు, ప్రభుత్వ ఆఫీసుల పరిసరాల్లో దేవస్థాన భూములలో, నీటి కాలువల వెంబడి అధిక మొత్తంలో. విరివిగా మొక్కలను నాటాలన్నారు. మొక్కలు నాటడంతోనే సరిపోదని... వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉందన్నారు. అందుకు గాను నాటిన మొక్కలకు వాటికి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు తమ వంతుగా కొన్ని మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని అన్నారు. మొక్కలు ఎండిపోకుండా, పశువులు మేయకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వన మహోత్సవం లో నిర్ధేశిత లక్ష్యాన్ని పూర్తి చేసేలా మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్, కోరారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు తప్పవని.. జిల్లా స్థాయి అధికారులు తమ కింది స్థాయి అధికారులు, సిబ్బందికి కూడా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతలను అప్పగించాలని అప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవసరమైన పండ్లు, పూల మొక్కలను ఆయా నర్సరీల నుంచి అందించి వాటిని నాటి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతా రామ రావు, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడీ, , జెడ్పి సీఈఓ ,గోపాల్, డి ఆర్ డి ఏ ,చిన్న ఓబులేసు, డి పి ఓ కృష్ణ, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కమీషనర్ కు వినతి పత్రాలు

**తెలంగాణ కెరటం జవహర్ నగర్ కాప్రా జులై 22:** వీధి కుక్కల దాడిలో మరణించిన బాలుడి తల్లిదండ్రులలో ఒకరికి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉద్యోగం, డబుల్ బెడ్ రూం లేదా ప్లాటును కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాల సమర్పణ. షేక్ మస్తాన్ బీ, చిరంజీవి, కిశోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో గల వికలాంగుల కాలనీ, ఆదర్శ్ నగర్ కు చెందిన విహాన్ అనే ఏడాదిన్నర బాలుడు జూలై-16 న వీధి కుక్కల దాడిలో మరణించిన విషయాన్ని గుర్తూ చేస్తూ, బాలుడి తల్లిదండ్రులలో ఒకరికి స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించి, డబుల్ బెడ్ రూం లేదా ఒక ప్లాటును వెంటనే కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ మేయర్ దొంతగాని కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ మరియు జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ తేజా మోహన్ కు ప్రజా సంఘాల సాధన కమిటీ, ఆదర్శ్ నగర్ బస్తీ కమిటీలు సోమవారం రోజున సంయుక్తంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. కార్మిక మహిళా సమాఖ్య షేక్ మస్తాన్ బీ, ఆదర్శ్ నగర్ బస్తీ కమిటీలకు చెందిన కిశోర్, చిరంజీవి అధ్యక్షతన జరిగింది. 2024, జూలై-22 న జరిగిన ఈపై కార్యక్రమంలో వీధి కుక్కల దాడిలో మరణించిన బాబు తల్లిదండ్రులకు ఉద్యోగం, డబల్ బెడ్ రూం లేదా ప్లాటు ను కేటాయిస్తామని ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని కోరారు. సమస్య తీవ్రతను గ్రహించి, స్వయంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ్ తో పాటు హైకోర్టు కూడ స్పదంచిన వియాన్ని గుర్తుచేస్తూ వెంటనే స్థానిక పాలకవర్గం, అధికారులు ప్రభుత్వం నుండి అందించే నష్టపరిహారాన్ని వెంటనే వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. 16/7/2024 న జరిగిన బాలుడి మరణంపై ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు 17/7/2024 న ఆందోళన కార్యక్రమంలో బాగంగా చేపట్టిన ధర్నా తోపాటు రాష్ట్ర ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల స్పందన వలన రాష్ట్ర ప్రజల కాక, దేశవ్యాప్తంగా కుక్కల దాడిలో నష్టపోయిన వారందరిని కూడ కదిలించిన ఘటనగా నిలిచిపోయిందని అన్నారు. మరో నెల రోజులలో పదవి విరమణ చేపట్టబోతున్న కమీషనర్ తేజా మోహన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, బాదిత కుటుంబాన్ని అన్నివిధాలా అదుకోవడానికి తగిన చొరవను చూపి, అధికారుల పట్ల జవహర్ నగర్ ప్రజలలో విశ్వాసనీయతను పెంచి, బాదిత బందు మిత్రులకు, కుటుంబ సభ్యులకు తగిన మానసిక ధైర్యాన్ని అందివ్వాలని కోరారు. ఈపై కార్యక్రమంలో షేక్ మస్తాన్ బీ, చిరంజీవి, కిశోర్లతో పాటు సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రవీణ్ కుమార్, భారత ప్రగతిశీల మహిళా సంఘం పెర్క సునీత, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ ద్రావిడ, అభ్యుదయ, ఉద్యమ రచయిత, కవి, కళాకారుడు షేక్ మీరా, ఐ.ఎఫ్.టి.యు.






శివబాబు, ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్, ఇఫ్టూ(శ్రామిక స్పందన) షేక్ షావలి మరియు ఆదర్శ్ నగర్ బస్తీ కమిటీల సభ్యులు పాలకొండ వెంకట్, భిక్షపతి, రాజేష్, జాశ్వ, శివ, కిరణ్, బాలమురళి, స్వప్న, వీరాచారి, సతీష్, రమేష్, శ్రీనివాస్, ప్రబాకర్ తధితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

**స్పందించిన మేయర్, డిప్యూటీ మేయర్, కమీషనర్:**

తమ వైపు నుండి బాదితులకు న్యాయం జరుగుతుందని, వారిని ఆదుకోవడానికి పాలకవర్గంతో మాట్లాడి, స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాబు ఏర్పాటు చేసి, ప్లాటును లేదా డబుల్ బెడ్ రూం ను వీలయినంత త్వరలో కేటాస్తామని మేయర్ దొంతగాని కొటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ హామి ఇచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ఎక్స్ గ్రేషియా కొరకు పై అధికారుల ద్రుష్టికి తీసుకెళ్ళామని, ప్రభుత్వం బాదితులకు న్యాయం చేస్తుందని అన్నారు. స్థానిక పాలకవర్గం కూడ బాదితులకు అండగా నిలిచారని గుర్తుచేశారు. కుక్కల బెడద నివారణకు కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్లు చేస్తే, ఎవరు స్పందించటం లేదని కమీషనర్ ద్రుష్టికి ప్రజాసంఘాలు, బస్తి కమిటీ నాయకులు తీసుకొచ్చారు. దానిపై వెంటనే సంబందిత అధికారులతో మాట్లాడుతానని అన్నారు. చివర్లో స్థానిక 28 డివిజన్లోనే జరిగిన బాలుడి ఘటనను ద్రుష్టిలో పెట్టుకొని ఆ డివిజన్ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ ను సంప్రదించాలని అనుకున్న ప్రజాసంఘాలు, బస్తి కమిటీలకు చెందిన నాయకులకు అందుబాటులో లేకపోయారు.

# రైతులకు ఆంక్షలులేని రుణమాఫీ చేయాలి



తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి జులై 22 రైతులకు ఆంక్షలులేని రుణమాఫీ చేసి శిత్తశుద్ధిని చాటుకోవాలని ప్రభుత్వాన్ని కోరిన మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు మైస ఉపేందర్ మాదిగ, ఉమ్మడి వరంగల్ జిల్లా హన్మకొండలో ఎం.హెచ్.పి.యస్. ముఖ్యనాయకుల సమావేశంలో ముఖ్య అధితిగా పాలుగొన్న (ఎం హెచ్ పి ఎస్) వ్యవస్థాపకులు మైస ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుల చేసిన రైతుల రుణమాఫీ ని ఆంక్షలు లేకుండా చిన్న, సన్న కారు రైతులందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు. దేశానికి రైతే ఎన్నుముక, రైతే రాజు, అనే నానుడి ప్రభుత్వ నినాదాన్ని నిజం చేయాలంటే రైతులకు ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని, వ్యవసాయ శాఖ మంత్రులను ఈ సందర్భంగా కోరారు.

పావు ఎకరం, అర ఎకరం, ఎకరం, రెండు ఏకారల కంటే తక్కువ ఉండే యస్.సి.,యస్.టీ.,బి.సి., మైనార్టీ రైతులకు ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎం.హెచ్.పి.యస్. నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవింద్ అశోక్ యూత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల మైపాల్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సంబంధిత బకాయిలు విడుదల చేయండి

**-కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి వినతి**




**తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జులై22:** ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2014-15 ఖరీఫ్ కాలంలో అదనపు లెవీ సేకరణకు సంబంధించి రూ. 1468.94 కోట్ల రాయితీని పెండింగ్‌లో పెట్టారని కేంద్ర మంత్రికి వివరిస్తూ సంబంధిత పత్రాలన్నీ కేంద్రానికి సమర్పించిన విషయాన్ని తెలియజేశారు . ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన 89,987.730 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. అలాగే 2021 మే నుంచి 2022 మార్చి వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్రానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కలిశారు. రాష్ట్రానికి బకాయిపడిన మొత్తాన్ని తక్షణం విడుదల చేయాలని కోరుతూ ఆ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ కలుసుకున్నారు.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి జులై22: తెలంగాణలో ప్రభుత్వం రాయితీపై రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న "మహాలక్ష్మి" సంక్షేమ పథకం గురించి వివరించారు. గ్యాస్ సిలిండర్ కోసం ప్రభుత్వం వినియోగదారులకు అందిస్తున్న రాయితీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఇతర అధికారులు ఉన్నారు.

## శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ బూట్లు వితరణ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 22) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న గిరిజన బాలుర హాస్టల్ విద్యార్థులకు సోమవారం అచ్చంపేట పట్టణంలోని ఉట్ల కోనేరు ప్రాంతానికి చెందిన ఎస్ రాజు ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల చొప్పున 50 మంది విద్యార్థులకు 100 జతల స్కూల్ యూనిఫామ్స్ డొనేట్ చేశారని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంతటి.క్రాంతి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ రాజు మాట్లాడుతూ సమాజానికి దూరంగా ఉన్న చెంచు గిరిజన విద్యార్థుల చదువుకు అవసరమైన స్కూల్ యూనిఫర్మ్ , స్కూల్ ఫీజులు మరియు హాస్టల్ లో ట్యూషన్ చెప్పడానికి వస్తున్న ఉపాధ్యాయుల జీతభత్యాల కోసం ప్రతి సంవత్సరం ఐదు నుంచి ఆరు లక్షల రూపాయలు ఐదు నుంచి ఆరు లక్షల రూపాయలు ఇస్తానని రాజు తెలిపారు. సోమవారం విద్యార్థుల స్కూల్ ఫీజు కోసం 50 వేల రూపాయలు స్కూల్ యాజమాన్యానికి చెల్లించారు. చెంచు గిరిజన విద్యార్థుల బాగోగులు చూస్తున్న వనవాసి సేవా ప్రకల్ప , వనవాసి కళ్యాణ పరిషత్ నిర్వాహకులకు ఒక్కొక్కరికి 10 క్వింటాళ్ల సన్న బియ్యం చొప్పున 20 క్వింటాల్ సన్న బియ్యం ఇస్తానని ఎస్.రాజు పేర్కొన్నాడు . సమాజంలో అందరిలాగే అడవి బిడ్డలు ఉన్నతంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాదే రాజు,మిర్యాల సుధాకరయ్య, డాక్టర్ బాల్ నారాయణ, కేతేపల్లి వెంకటేష్,కోట భాస్కర్,సాధిక్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

**- ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి. కమిషనర్ రాజ మల్లయ్య.**




కీసర / దమ్మాయిగూడ, జులై 22 (తెలంగాణ కెరటం): దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ రాజ మల్లయ్య ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. దమ్మాయిగూడ పురపాలక సంఘం వివిధ కాలనీ లలో ఉన్న సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరించారు. ఆరు అర్జీలను వివిధ సమస్యలపై కాలనీవాసులు తెలియజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ రాజ మల్లయ్య , మేనేజర్ వెంకటేశం, దమ్మాయిగూడ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు రైతు భీమా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 22 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని మర్కక్,ఎర్రవల్లి,దామరకుంట లో గల రైతు వేధికలలో 2024 సంవత్సరానికిగాను రైతు భీమా నమోదు వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు బీమా పథకం లో కొత్తగా పట్టాదారు పాసు బుక్కులు వచ్చిన వారు మరియు రైతు బీమా లో ఇది వరకు నమోదు కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలని,18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు గల పట్టాదారులు అర్హులని తెలిజేశారు.దీనికి గాను రైతు బీమా ఫారం,రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు,పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్ జతపరిచి రైతు వేదిక లో వెంటనే సమర్పించగలరని తెలియజేసారు.రైతులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని,ఈ ప్రేమియంని తెలంగాణ ప్రభుత్వం భరిస్తుందని తెలియజేశారు.ఏ కారణం చేత రైతు మరణించిన రైతు నామినికి 05 లక్షల రైతుభీమా అందించబడునని అన్నారు.రైతు భీమాలో పేరు తప్పుగా నమోదు జరిగిన లేదా మీరు ఎంచుకున్న నామిని మరణించిన లేదా మీరు మీయొక్క నామిని ని మార్చుకోవాలి అనుకున్నా వెంటనే మీ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మార్పులకు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్,విష్ణు వర్ధన్,అశ్విని,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేనేపల్లి లక్ష్మమ్మ ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ రాములు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 22): నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేష్ రావు మాతృమూర్తి కీర్తిశేషులు వేనపల్లి లక్ష్మమ్మ ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో సోమవారం నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ పోతుగంటి రాములు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రాములు, గువ్వల బాలరాజు తో పాటుగా గణేష్ రావు, శ్రీపతి రావు, నారాయణరావు ,శేఖర్ రెడ్డి, కే వి ఎన్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,ఆనంద్ రెడ్డి, మదన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు అంజన్ రెడ్డి, లింగమయ్య,మారం రాజు,నాగయ్య గౌడ్, శ్రీనివాస్, మల్లేష్ నాయకులు తదితరులు ఉన్నారు.

## విమానంలో సాంకేతిక లోపం.. ఒమన్‌కు దారి మళ్లింపు




అబుదాబి నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఇండిగోకు చెందిన 6%జు% 1406 విమానంలో టెక్నికల్ సమస్య వచ్చింది. దాంతో పైలెట్ ఆ విమానాన్ని ఒమన్ రాజధాని మస్కట్‌కు మళ్లించాడు. మస్కట్‌లో ప్రయాణికులకు బస ఏర్పాటు చేశారు. అనంతరం ప్రయాణికులు వారి గమ్యాలకు చేరుకునేందుకు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. మరోసారి విమానాన్ని పరీక్షించిన తర్వాత ప్రయాణానికి సిద్ధం చేస్తామని ఇండిగో ప్రతినిధి తెలిపారు.

# జిల్లా గ్రంథాలయానికి కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టాలి.

**– ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన సామాజిక ఉద్యమకారుల వినతి.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 22): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనానికి ప్రముఖ సాహితీవేత్త,కవి, పండితులు,పరిశోధకులు,విమర్శకులు శతాధిక గ్రంథకర్త,కీ.శే. డా.కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు సామాజిక ఉద్యమకారులు వి.రాజశేఖర్ శర్మ,దుగ్యాని వెంకటయ్య విజ్ఞప్తి చేశారు.డా.కపిలవాయి లింగమూర్తి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి మరుగున పడిన గ్రామాల చరిత్రను,దేవాలయాల చరిత్రను వెలికి తీసి జిల్లా చరిత్రకు ఒక సుస్థిర రూపం కల్పించారని,ఇప్పటికి పాలమూరు జిల్లాలోని ఏ దేవాలయాల చరిత్రకైనా వారి పాలమూరు జిల్లా దేవాలయాలు పుస్తకమే ఆధారమని,ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కవులకు,కళాకారులకు,మిత్రులకు మార్గదర్శనము చేసి ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దినారని, ఏడు దశాబ్దాల సాహితీ సేవలకు గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2014లో గౌరవ డాక్టరేట్ (డి.లిట్) ప్రధానము చేసినదనదని,వీరు రాష్ట్రవ్యాప్తంగా,జిల్లా వ్యాప్తంగా ఎన్నో పురస్కారాలు,సన్మానాలు, బిరుదులు అందుకున్నారని, ఎన్నో సాహిత్య సంస్థలకు సేవలు అందించినారని అవిశ్రాంతంగా,నిస్వార్ధంగా జీవితాంతం వారు చేసిన సాహితీసేవలను గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి మాన్యులు కీ.శే. డా.కపిలవాయి లింగమూర్తి స్మారక గ్రంథాలయము అని పేరు పెట్టాలని కలెక్టర్ కు ఇచ్చిన విన్నపంలో విజ్ఞప్తి చేశారు.

# తమ భూమిని తమకు అప్పగించాలని రైతులు పురుగుల మందు తాగే ప్రయత్నం చేశారు.

**– సర్వే నంబర్ 1547/10 లో గల భూమిని కొందరు దౌర్జన్యంగా చదును చేస్తున్నారని ఆరోపణ.**

**– దీనికి నిరసనగా తహసిల్దార్ కార్యాలయం వద్ద సుమారు రెండు గంటల పాటు రైతులు నిరసన ధర్నా.**

**– తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన రైతులు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 22: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం రోజు రామాయంపేట పట్టణానికి చెందిన అన్నమైన మల్లయ్య తండ్రి నర్సయ్య సర్వేనెంబర్ 1547/10 గల భూమి నలుగురు అన్నదమ్ముల మధ్యలో ఉన్న భూమిని మేము నలుగురం ఈ 1984 లో రిజిస్ట్రేషన్ చేసుకుని నలుగురి పేర్ల మీద మార్పిడి చేసుకుంటిమి.ఇప్పటివరకు మేము 40 సంవత్సరాలుగా కబ్జా ఉండి భూమిని సాగు చేసుకుంటున్నాము.ఈ ఖరీఫ్ సీజన్ లో పంట వేస్తుండగా మా పక్కన భూమి సాగు చేస్తున్నటువంటి నలుగురు వ్యక్తులు రామాయంపేట కు చెందిన శీలం వెంకట్ రెడ్డి,బాల్ రేడ్డి,అభిలాష్ రెడ్డి, అనిల్ రెడ్డి వీరు దౌర్జన్యంగా భూమిని ఆక్రమించుకోవాలని పోలీసుల ద్వారా మమ్మల్ని బెదిరించి ఈ భూమి మాది అని లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇట్టి విషయంలో తహసిల్దార్ రజిని కుమారికి ప్రజావాణిలో వినతి పత్రం తాము అందజేశామని తెలిపారు.ఈ భూమి విషయంలో ఇటు ప్రభుత్వ అధికారులు పోలీసులు తమకు న్యాయం చేసి మా భూమిని మాకు ఇప్పించాలని వారు కోరుతున్నారు. తాసిల్దార్ కార్యాలయం ముందు సుమారు రెండు గంటలపాటు నిరసన ధర్నా చేపట్టిన రైతులు తహసిల్దార్ రజనీకుమారికి వినతి పత్రం అందజేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడుపరిష్కరించండి.

**– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 22): ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయవద్దని తెలిపారు. సోమవారం 74 ఫిర్యాదులు రాగా అందులో వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు హాస్టల్ సీట్ల వంటివి ఉన్నాయి. అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో గోపాల్ నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# నేటి నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు.



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 22: నేటి నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు ఆగస్టు 12 వరకు కొనసాగుతాయి. ఇవాళ పార్లమెంటులో కేంద్రం ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనుంది.మంగళవారం రోజున కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 2024–25 ఆర్థిక ఏడాదిలో మిగిలిన 8 నెలలకు పద్దును ప్రవేశపెడతారు. ఈ సమావేశాల్లో 6 బిల్లులను సభ ఆమోదం కోసం కేంద్రం తీసుకురానుంది. మరోవైపు నీట్ పేపర్ లీకేజీ, కావడి యాత్ర వివాదాలపై కేంద్రాన్ని విపక్షం నిలదీయనుంది.మరోవైపు సంప్రదాయాన్ని అనుసరించి డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయించాలని ఆదివారం నాటి అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ డిమాండ్ చేసింది. బడ్జెట్ సమావేశాల కార్యాచరణపై చర్చించేందుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ప్రభుత్వం దీనిని నిర్వహించింది. ఇంటర్నెట్‌ను ప్రజలందరికి ఉచితంగా అందుబాటులోకి తీసుకురావాలనే ప్రైవేటు మెంబర్ బిల్లును పరిగణనలో తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదించింది. ఉన్నత న్యాయస్థానాల విశ్రాంత న్యాయమూర్తులు రాజకీయాల్లోకి రావడం, కృత్రిమ మేధ, డీప్‌ఫేక్, పౌరసత్వ సవరణ చట్టంపైనా ఇలాంటి 23 బిల్లుల్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు..

# వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడిన సబర్వాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (జూలై 22): వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడిన స్మిత సబర్వాల్ ను వెంటనే సస్పెండ్ చేసి ఆమెపై ఎంక్వైరీ వేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల రిజర్వేషన్ గురించి ఉన్నత హోదాలో ఉన్న అధికారిగా వారు మాట్లాడటం అంటే భారత రాజ్యాంగం ప్రకారం కేటాయించిన రిజర్వేషన్ విధానాన్ని కించపరిచే విధంగా మాట్లాడడంపై వెంటనే ప్రభుత్వం ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంలో సీనియర్ అధికారిగా పనిచేస్తూ ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకం మాట్లాడటం అంటే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించడమే అని అన్నారు. ఐఏఎస్ అధికారుల రూల్స్ ను ఉల్లంగించడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోడ్ అఫ్ కండక్ట్ కు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలి అని అన్నారు. దివ్యంగుల చట్టం ప్రకారం, అవమానకరమైన వాక్యాలు చేసిన వారి పై కఠినంగా చర్యలు తీసుకోవాలని లేనిచో వికలాంగుల సంఘాలతో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# షార్ట్ సర్క్యూట్ కాదు.. ఘటనపై డీజీపీ సంచలన వ్యాఖ్యల

అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసులో జరిగిన అగ్నిప్రమాదం ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటన ప్రమాదం కాదని.. ఉద్దేశపూర్వకంగా జరిగిన ఇన్సిడెంట్‌గా అనిపిస్తోందని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. అలాగే ఈ ఘటనకు షార్ట్ సర్క్యూట్ కారణం కాదని అధికారులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఘటనాస్థలిలో క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు సేకరించిన ఆధారాల ప్రకారం.. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణం కాదని ప్రాథమికంగా నిర్ధారించారు.మరోవైపు సీఎం చంద్రబాబు ఆదేశాలతో డీజీపీ హెలికాప్టర్ ద్వారా అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించి.. ఘటనపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు కీలక వివరాలు వెల్లడించారు. ఆదివారం రాత్రి 11 గంటల 30 నిమిషాల సమయంలో మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రమాదం జరిగిందని డీజీపీ చెప్పారు. అయితే మూడు గంటల పరిశీలన తర్వాత అది ప్రమాదం కాదు.. ఇన్సిడెంట్‌గా భావిస్తున్నామంటూ డీజీపీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాత్రి పదకొండున్నర సమయంలో ప్రమాదం జరిగిందన్న డీజీపీ ద్వారకా తిరుమలరావు.. 22ఏ భూముల రికార్డులున్న గదిలో ఈ ఘటన జరిగిందన్నారు. కీలక దస్త్రాలున్న విభాగంలో ప్రమాదం జరగడం వెనుక అనుమానాలు వ్యక్తం చేశారు.

మరోవైపు ప్రమాదంపై ఆర్డీవోకు సమాచారం అందినప్పటికీ.. ఆయన కలెక్టర్‌కు చెప్పలేదని డీజీపీ చెప్పారు. అలాగే ఘటనకు గురించి తెలిసిన స్థానిక సీఐ కూడా ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం ఇవ్వలేదని డీజీపీ తెలిపారు. దీంతో ఈ ఘటనపై అనుమానాలు వస్తున్నాయని డీజీపీ చెప్పారు. ఘటనలో రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారుల అలసత్వం కనిపిస్తోందన్న డీజీపీ.. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ జరిగేందుకు ఛాన్సే లేదన్నారు. ఆఫీసులోని కరెంట్ వోల్టేజ్ తేడాలు లేవని అధికారులు చెప్పారని.. ఇదే విషయాన్ని ఫోరెన్సిక్ నిపుణులు కూడా ధ్రువీకరించారని డీజీపీ చెప్పారు.మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసు కిటికీ బయట అగ్గిపుల్లలు కనిపించాయన్న ఏపీ డీజీపీ.. బయట కూడా కొన్ని ఫైళ్లు తగలబడి కనిపించాయన్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే.. అనుమానాలు పెరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు.

మరోవైపు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం ఘటనపై దర్యాప్తునకు 10 బృందాలను ఏర్పాటు చేశామన్న డీజీపీ.. ఒకట్రెండు రోజుల్లో కేసును సీఐడీకి బదిలీ చేసే అంశంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ ఘటనకు సంబంధించి ప్రజల వద్ద ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. ఇక ఈ ప్రమాదంలో మొత్తం 25 అంశాలకు సంబంధించిన రన్నింగ్ ఫైల్స్ కాలిపోయినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. వీటిలో చుక్కల భూములు, నిషేధిత భూముల రికార్డులు ఉన్నట్లు వివరించారు. వీటిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

# ప్రవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 22): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలను నడిపించాలని సిడిపిఓ దమయంతి అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట ముగింపు కార్యక్రమం సిడిపిఓ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లలో చేర్పించాలని, ప్రవేటు పాఠశాలలో చేర్పించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రమేష్, వెంకటేష్ ,ఏ సి డి పి ఓ కమల, సూపర్వైజర్లు విజయమనెమ్మ, రాజేంద్ర, స్వర్ణలత, అంగన్వాడీ టీచర్స్ సంధ్య, సుగుణ, భారతి ,చంద్రకళ, విజయ, కవిత చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 22: అధికారులు సకాలంలో సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలి. వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రెవెన్యూ అధికారులనుఆదేశించారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఫిర్యాదుదారుల నుండి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చేందుకు ధరణిలో అర్ఓఅర్ చట్టం ను తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అందుకు స్పందిస్తూ ఆయన ఆయా డిపార్ట్మెంట్ అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని సూచించారు.

# భాదితులకు మెరుగైన సేవలను అంధించేదుకు సైబర్ వారియర్స్ కృషి చేయాలి.

**– జరుగుతున్న ట్రెండింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి**

**– సైబర్ నేరం జరిగిందని ఎవరైనా బాధితులు పోలీస్ స్టేషన్కు వస్తే ఎలాంటి తాత్సారం చేయకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలి**

**– సైబర్ క్రైమ్ ఏసిపి శ్రీనివాస్**

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఆదేశానుసారం ఈరోజు జిల్లాలో ఉన్న సైబర్ వారియర్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ట్రెండింగ్ సైబర్ నేరాల గురించి ఒకరోజు వర్క్ షాప్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసిపి శ్రీనివాస్, నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణ గురించి కృషి చేయాలని తెలిపారు. ట్రెండింగ్ సైబర్ నేరాలు తక్కువ కాలంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని, పార్ట్ టైం జాబ్స్, ఫెడెక్స్ మరియు ఇతర కొరియర్, తదితర సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటి బారిన పడకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాల గురించి సైబర్ వారియర్స్ కు వివరించడం జరిగిందని. పోలీస్ శాఖ సైబర్ నేరాల నియంత్రణ కోసం సైబర్ నేర బాధితులకు మెరిగైన సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఏక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ వారీగా ఈ విభాగాలు కృషి చేయాలని సూచించారు సైబర్ కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలు సేకరించి నేరస్థులను గుర్తించటం, నేరగాళ్లకు శిక్ష పడేలా చేయడం, బాధితులకు న్యాయం చేయడం అనేది సైబర్ వారియర్స్ చాలెంజ్ గా తీసుకొవాలన్నారు. పోలీస్ శాఖలో నియమితులై పూర్తి స్థాయిలో టెక్నాలజీపై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి ప్రజలకు త్వరితగతిన సేవలించేలా ఈ సైబర్ వారియర్స్ ని తయారు చేసినామని తెలిపారు. సైబర్ వారియర్స్ సైబర్ ఆర్థిక నేరాలు, కంప్యూటర్ వైరస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ చాలెంజెస్, రిస్క్ అండ్ మేనేజ్మెంట్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ యాక్ట్, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఇంటర్‌నెట్ డేటా సెంటర్, నెట్ వర్కింగ్ వ్యవస్థ, నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్, ఇన్ఫర్మేషన్ ఆడిటింగ్ కంప్లైన్స్, ఐవోటీ, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్, మొబైల్ అప్లికేషన్స్ సెక్యూరిటీ, సోషల్ మీడియా ఇన్ ఈ గవర్నెన్స్, ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితరాలపై శిక్షణ ఇచ్చినామని అందజేయడం జరిగిందన్నారు. సైబర్ నేరాలలో ఫ్రిజ్ అయిన డబ్బులను త్వరగా ఇప్పించే విధంగా తరుకు చర్యలు సైబర్ వారియర్స్ తీసుకోవాలని సూచించారు. ఈ





కార్యక్రమంలో సైబర్ వారియర్స్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేయర్, డిప్యూటీ మేయర్, కమీషనర్ కు వినతి పత్రాలు..

కాప్రా / జవహర్ నగర్, జూలై 22 (తెలంగాణ కెరటం)వికలాంగుల కాలనీ, ఆదర్శ్ నగర్ కు చెందిన విహాన్ అనే ఏడాదిన్నర బాలుడు జూలై–16 న వీధి కుక్కల దాడిలో మరణించిన విషయాన్ని గుర్తు చేస్తూ, బాలుడి తల్లిదండ్రులలో ఒకరికి స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించి, డబుల్ బెడ్ రూం లేదా ఒక ప్లాటును వెంటనే కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ మేయర్ దొంతగాని కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ మరియు జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ తేజా మోహన్ కు ప్రజా సంఘాల సాధన కమిటీ, ఆదర్శ్ నగర్ బస్తీ కమిటీలు సోమవారం రోజున సంయుక్తంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. కార్మిక మహిళా సమాఖ్య షేక్ మస్తాన్ బీ, ఆదర్శ్ నగర్ బస్తీ కమిటీలకు చెందిన కిశోర్, చిరంజీవి అధ్యక్షతన జరిగింది. జూలై–22 న జరిగిన ఈపై కార్యక్రమంలో వీధి కుక్కల దాడిలో మరణించిన బాబు తల్లిదండ్రులకు ఉద్యోగం, డబల్ బెడ్ రూం లేదా ప్లాటు ను కేటాయిస్తామని ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని కోరారు. సమస్య తీవ్రతను గ్రహించి, స్వయంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ్ తో పాటు హైకోర్టు కూడ స్పదంచిన వియాన్ని గుర్తుచేస్తూ వెంటనే స్థానిక పాలకవర్గం, అధికారులు ప్రభుత్వం నుండి అందించే నష్టపరిహారాన్ని వెంటనే వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. జులై16 న జరిగిన బాలుడి మరణంపై ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు 17 జులై న ఆందోళన కార్యక్రమంలో బాగంగా చేపట్టిన ధర్నా తోపాటు రాష్ట్ర ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల స్పందన వలన రాష్ట్ర ప్రజల కాక, దేశవ్యాప్తంగా కుక్కల దాడిలో నష్టపోయిన వారందరిని కూడ కదిలించిన ఘటనగా నిలిచిపోయిందని అన్నారు. మరో నెల రోజులలో పదవి విరమణ చేపట్టబోతున్న కమీషనర్ తేజా మోహన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, బాదిత కుటుంబాన్ని అన్నివిధాలా అదుకోవడానికి తగిన చొరవను చూపి, అధికారుల పట్ల జవహర్ నగర్ ప్రజలలో విశ్వాసనీయతను పెంచి, బాదిత బంధు మిత్రులకు, కుటుంబ సభ్యులకు తగిన మానసిక ధైర్యాన్ని అందివ్వాలని కోరారు. ఈపై కార్యక్రమంలో షేక్ మస్తాన్ బీ, చిరంజీవి, కిశోర్లతో పాటు సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రవీణ్ కుమార్, భారత ప్రగతిశీల మహిళా సంఘం పెర్క సునీత, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ ద్రావిడ, అభ్యుదయ, ఉద్యమ రచయిత, కవి, కళాకారుడు షేక్ మీరా, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు,



ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్, ఇఫ్టూ(శ్రామిక స్పందన) షేక్ షావలి మరియు ఆదర్శ్ నగర్ బస్తీ కమిటీల సభ్యులు పాలకొండ వెంకట్, భిక్షపతి, రాజేష్, జాశ్వ, శివ, కిరణ్, బాలమురళి, స్వప్న, వీరాచారి, సతీష్, రమేష్, శ్రీనివాస్, ప్రబాకర్ తధితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

**స్పందించిన మేయర్, డిప్యూటీ మేయర్, కమీషనర్ లు..**

తమ వైపు నుండి బాదితులకు న్యాయం జరుగుతుందని, వారిని ఆదుకోవడానికి పాలకవర్గంతో మాట్లాడి, స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాబు ఏర్పాటు చేసి, ప్లాటును లేదా డబుల్ బెడ్ రూం ను వీలయినంత త్వరలో కేటాస్తామని మేయర్ దొంతగాని కొటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ హామి ఇచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ఎక్స్ గ్రేషియా కొరకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళామని, ప్రభుత్వం బాదితులకు న్యాయం చేస్తుందని అన్నారు. స్థానిక పాలకవర్గం కూడ బాదితులకు అండగా నిలిచారని గుర్తుచేశారు. కుక్కల బెడద నివారణకు కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్లు చేస్తే, ఎవరు స్పందించటం లేదని కమీషనర్ దృష్టికి ప్రజాసంఘాలు, బస్తి కమిటీ నాయకులు తీసుకొచ్చారు. దానిపై వెంటనే సంబందిత అధికారులతో మాట్లాడుతానని అన్నారు. చివర్లో స్థానిక 28 డివిజన్లోనే జరిగిన బాలుడి ఘటనను ద్రుష్టిలో పెట్టుకొని ఆ డివిజన్ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ ను సంప్రదించాలని అనుకున్న ప్రజాసంఘాలు, బస్తి కమిటీలకు చెందిన నాయకులకు అందుబాటులో లేకపోయారు.

## బిజెపి, రాష్ట్ర ఓబిసి మోర్చా పిలుపు మేరకు అన్ని తహసిల్దార్ ఆఫీస్ లో మెమోరండం సమర్పించడం జరిగింది.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 22: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి మోర్చా పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో మెమోరండం సమర్పించడం జరిగిందని, దీనిలో భాగంగా మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కు వినతి సమర్పించడం జరిగింది. కామారెడ్డి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన బీసీ డిక్లరేషన్ అలాగే బీసీలకు ఇస్తానని చెప్పి 40 శాతం రిజర్వేషన్ అలాగే బీసీ కమిషన్ లాంటివి ఎన్నో హామీలు బీసీలకు అమలు చేస్తానని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం గద్దెనెక్కి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు బీసీలకు ఎటువంటి హామీ అమలు కాలేదు. నేడు బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని నిజాంపేట తహసిల్దార్ కి మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, బిజెపి రాష్ట్ర నాయకుడు వెలుముల సీతారాములు, రాగి రాములు, నాయిని ప్రసాద్, రంజిత్ రెడ్డి, ఆకుల రమేష్, బాజా అంజయ్య, భానుచందర్, ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

## పరిగిలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో గురు పౌర్ణిమ మహోత్సవ కార్యక్రమం ఘణంగా




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 22: వరిగి నరన్వతి విద్యాలయంలో నిర్వహించారు.ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ భాస్కర యోగి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ చైర్ పర్సన్ విజయభారతి హాజరయ్యారు.గురు పౌర్ణిమ ప్రాముఖ్యత, ఆధ్యాత్మిక చింతన గురించి భాస్కర యోగి వివరించారు. అన్యాయానికి గురై... న్యాయం కోసం ఎదురుచూస్తున్న వారికి %చీఎ=జ% అండగా ఉంటుందని విజయభారతి తెలిపారు.ప్రజలు %చీఎ=జ% సేవలు వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ భౌదిక్ ప్రముఖ్ జెయ దెవ్వ బిజెపి జిల్లా అధ్యక్షులు %ఖ%. మాధవరెడ్డి, నేషనల్ లిస్ట్ ఆఫ్ న్యూ చైర్మన్ సాయి కృష్ణ, అవార్డు గ్రహీత ప్రముఖులు %దీ.ూ%. శర్మ,కొండ లక్ష్మి కాంతారెడ్డి మరియు రాఘవేందర్ గౌడ్, %ఖ%.నరేందర్ రెడ్డి,బి. జనార్దన్ రెడ్డి బిజెపి నాయకులు ఆర్ఎస్ఎస్ సంఘ సేవకులు తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 22): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 113 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్థానిక ప్రజాభవాల్లో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ఆడబిడ్డల పెళ్లి కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు వివిధ మండలాలకు చెందిన తహసిల్దార్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ గ్రామము నుండి చెంచు పలుగు తండకు బీటీ రోడ్డు వేయాలంటూ సిపిఎం పార్టీ నిరసన.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (జూలై 22): భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల చెంచు పలుగు తండా గ్రామములో పర్యటించి గ్రామ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు ప్రధానంగా లక్ష్మాపూర్ నుండి చెంచు పలుకు తండ వరకు బీటీ రోడ్డు వేయాలని సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలని, ధరణి సమస్యలు పరిష్కారం చేయాలని, రేషన్ కార్డు లేని వాళ్లకు రేషన్ కార్డులు ఇవ్వాలని, సిపిఎం బృందం ముందుకు సమస్యలను వివరించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ సిపిఎం మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ లు మాట్లాడుతూ 2023 అక్టోబర్ నెలలో లక్ష్మాపూర్ నుండి చెంచు పలుగు తండ వరకు బీటీ రోడ్డు వేయాలని పనులు ప్రారంభించినారని, ఇప్పటివరకు రోడ్డును పూర్తి చేయలేదని, బడ్జెట్ లేదని రోడ్డు పనిని వాయిదా వేయడం జరిగిందని అన్నారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు లేక తండా ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2007 సంవత్సరంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశామని ఇప్పటివరకు కూడా తండావాసులకు పట్టాలు ఇవ్వలేదని, వెంటనే ఇవ్వాలని అన్నారు.
ధరణి సమస్యలను పరిష్కరించాలని, రేషన్ కార్డు లేని వారికి అర్హులైన వారికి పింఛన్లు ఇచ్చి పరిష్కారం చేయాలని అన్నారు. లేనిచో ఈనెల 29వ తారీఖు నాడు అచ్చంపేట ఎమ్మార్వో ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అఖిలేష్, తండా ప్రజలు రవీందర్ రవి నాయక్, భాస్కర్, మహిళలు దేవి లీ, పింప్లి, లక్ష్మి, టీకే నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు,



# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి గడ్డం కాశీనాథ్.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 22: భారతీయ జనతా పార్టీ ఓబిసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బీసీ డిక్లరేషన్ ఉద్యమాన్ని మెదక్ జిల్లా ఓబీసీ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో తాసిల్దార్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మెదక్, హవేలీఘన్పూర్, రామయంపేట్, నిజాంపేట్, మండల కేంద్రంలోని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తదనంతరం మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీల అందరికీ ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఓబిసి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల లోపు కుల గణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ లందరికీ రిజర్వేషన్లు పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే రెండవ దశ గొర్రెల పంపిణీకి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని అకౌంట్లో వేస్తామని హామీ మరచి గొల్ల కురుమలను తప్పుదోవ పట్టించిన రేవంత్ రెడ్డి బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లో చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఒక లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం ఎం.బి.సి.కులాల కోసం ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖను ఇంతవరకు ఏర్పాటు చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారులకు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పూచి కత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తాను.అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఆరు నెలల్లో ఇస్తామని బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రిని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ప్రశ్నిస్తుంది సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల స్కాంకు అవినీతికి తెరలైపిన కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్,మున్నూరుకాపు, గంగపుత్ర, గౌడ కులస్తులకు, పద్మశాలి,విశ్వకర్మ,రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం. కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు తీసుకోలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించడానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అన్ని తహసిల్దార్ కార్యాలయంలో తహసీదారులకు వినతి పత్రాలు అందజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ కంకణం కట్టుకుంది. మెదక్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి, మెదక్ టౌన్ ప్రెసిడెంట్ నాయిని ప్రసాద్, జిల్లా నాయకులు రాగి రాములు వెనుముల సిద్ధి రాములు రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు చింతల శేఖర్ రామంపేట టౌన్ ప్రెసిడెంట్ భాను ,ఆకుల రమేష్ ఓబీసీ ఉపాధ్యక్షుడు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల శ్రీనివాస్ గౌడ్ అంజయ్య హవేలిగన్పూర్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మంగలి రాజు ,బూత్ అధ్యక్షుడు కల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.




# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

**– బిజెపి ఓబీసీ మోర్చా డిమాండ్**
**– డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత**

హుస్నాబాద్, జులై 22బీ తెలంగాణ కెరటం ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో చేసిన బిసి డిక్లరేషన్ ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోహెడ మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కక్కర్ల దామోదర్ గౌడ్ డిమాండ్ చేశారు. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి దామోదర్ గౌడ్ కోహెడ మండల డిప్యూటీ తహిసిల్దార్ ఎర్ర దేవేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ ను అమలు చేయడంలో కాలయాపనకు నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలల లోపు కులగణన చేసి, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, హామీని తుంగలో తొక్కిందని విమర్శించారు జ్యోతిరావు పూలే పేరుతో, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఏడాదికి రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని తెలిపారని, ఇప్పటి వరకు నిధుల విడుదలపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పూచికత్తు లేకుండా పది లక్షల వరకు రుణాలు ఇస్తామన్న విషయాన్ని మరిచిపోయారని ఆక్షేపించారు. ప్రభుత్వం వారం రోజుల్లో బీసీ డిక్లరేషన్ పై చర్యలు చేపట్టాలని లేనట్లయితే, లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్ల ముందు ధర్నాలు, నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఖమ్మం సతీష్, బొమ్మగాని శివకుమార్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకుడు బీనవేని లక్ష్మణ్ యాదవ్, ఓబీసీమోర్చా మండల ప్రధానకార్యదర్శి ఎదులాపురం రాజు చారి, మెండె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు సహజం

**– మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారని**

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: సిద్దిపేట పురపాలక సంఘం లో విధులు నిర్వహిస్తూ సిద్దిపేట మున్సిపల్ నుండి బదిలీ పై వెళ్తున్న సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. కమిషనర్ ప్రసన్న రాణి సిబ్బందికి పూల మాల వేసి,శాలువాతో సన్మానించారు. విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. బదిలీ అయిన అధికారులు
1. సామల ఐలయ్య (సెరి కల్చర్) సిద్దిపేట నుండి కామారెడ్డి 2. కిష్టయ్య (సీనియర్ అసిస్టెంట్) సిద్దిపేట నుండి కరీంనగర్ 3. కనకయ్య (సీనియర్ అసిస్టెంట్) సిద్దిపేట నుండి మెదక్
4. ప్రసాద్ (జూనియర్ అసిస్టెంట్) సిద్దిపేట నుండి హుస్నాబాద్ 5. కె. రమేష్ (జూనియర్ అసిస్టెంట్) సిద్దిపేట నుండి గజ్వేల్ 6. మొగిలి (జూనియర్ అసిస్టెంట్) సిద్దిపేట నుండి హుస్నాబాద్ 7. సుమలత (బిల్ కలక్టర్) సిద్దిపేట నుండి గజ్వేల్ 8. మేఘమాల (బిల్ కలక్టర్ ) సిద్దిపేట నుండి దుబ్బాక 9. రమేష్ (బిల్ కలక్టర్) సిద్దిపేట నుండి గజ్వేల్ కి బదిలీ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఉద్యోగులతో సత్సంబంధాలతో విధులు నిర్వర్తించారన్నారు. ఉత్తమ పనితీరు కనబర్చి వారికంటూ ప్రత్యేక స్థానం నిలుపుకున్నారన్నారు. వారు భవిష్యత్‌లో మరింత పేరు గడించాలని, వారు బదిలీ అయిన మున్సిపల్ లో సైతం తమకంటూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ లో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వారిని ఘనంగా సన్మానించారు. బదిలీ అయిన సిబ్బంది సైతం తమకు ఇన్ని సంవ్సరాలుగా వీధి నిర్వహణలో అన్ని రకాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు వైస్ చైర్మన్ జంగిటీ కనకరాజు,కౌన్సిల్ సభ్యులు మల్లికార్జున్,సద్ది నాగరాజు గార్లు %ఛ% కో ఆప్షన్ మొహమ్మద్ సయీద్ గారు, బందారం రాజు గారు, మున్సిపల్ అన్ని విభాగాల ఉన్నతాధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (జూలై 22): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు గ్రామంలో ఆరో వార్డు, పదో వార్డులలో సిసి రోడ్లు వేసి రోడ్డుపై నీటి క్యూరింగ్ కోసం వేసిన మట్టిని తొలగించకపోవడంతో బురద మాయంగా మారిందని వార్డు ప్రజలకు నడవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తొలగించి సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్, గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, లాల్ మమ్మద్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి గ్రామం అంతా బురద మయంగా మారిందని, గుంతలలో నీటితో నిండి మురికి నీటి వల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆ గుంతలన్నీ కూడా మట్టితో పూడించి నీటి నిలువ లేకుండా చేయాలని వారు అన్నారు. వార్డులలో వీధిలైట్లు కరెంటు సమస్య ఉందని విద్యుత్ స్తంభాలకు బల్బులు వెంటనే అమర్చి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. పారిశుద్ధ్య పనులను చేపట్టి గ్రామ ప్రజలను రోగాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ సెక్రెటరీ దేనని వారు కోరారు.సమస్యల పరిష్కారం చేయకపోతే వారం రోజులలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. గ్రామ ప్రజలకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఇళ్ల స్థలాల సమస్య తీవ్రంగా ఉందని ఆ సమస్యను పరిశీలించి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మధు, మాసయ్య, వెంకటయ్య,ఆంజనేయులు, భారీమమ్ ,తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళా మృతి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 22: అనారోగ్యంతో బాధపడుతూ ఓ మహిళా మృతి చెందిన సంఘటన చేర్యాల పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చేర్యాల పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం చేర్యాల పట్టణ మాజీ అధ్యక్షులు నిల శివకుమార్ సతీమణి నిల సంతోషి (43)అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న పలువురు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, స్థానిక వర్తక వాణిజ్య సంఘాలు, రాజకీయ నాయకులు కలిసి సంతోషి మృతదేహానికి నివాళి అర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి సంతాపం తెలియజేశారు. మృతురాలికి ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు.

# ఓబీసీ లకు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలి.

**-తహసిల్దారు కు వినతి పత్రం అందజేత**

**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూలై 22**

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని మాట ఇచ్చి ఇప్పటికీ 8 నెలలు అవుతోంది.

అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అనే సామెత లాగా ఉంది రేవంత్ రెడ్డి గారి పాలన. ఓబీసీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి డిమాండు చేస్తూ బీజేపీ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గర్దాస్ సతీష్ ఆద్వర్యంలో చిగురుమామిడి మండల ఎంఆర్ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ తో కలిసి గార్దస్ సతీష్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు.గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు.బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు.అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు



మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు.. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుంది. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదు. కావున పై విషయాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మీ ద్వారా ప్రభుత్వము దృష్టికి తీసుకురావడం జరుగుతూంది. ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు పడాల శ్రీనివాస్ ,ఓబీసీ మండల కార్యదర్శి నడిగోట్టు కిరణ్,రాజయ్య,కొలిపాక నర్సయ్య తదితురులు పాల్గొన్నారు.

# మత్స్యకార సొసైటీలలో ముదిరాజులకు భాగస్వామ్యం కల్పించాలని జిల్లా ప్రజావాణిలో బాల్కొండ ముదిరాజ్ సంఘాల ఫిర్యాదు



**తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 22 :**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గ ముదిరాజ్ కులస్తులను బి.సి. డి. నుండి, బీ.సీ. ఏ.లోకి, ముదిరాజ్ కులస్తులను మార్చాలని, అంతేకాకుండ, మత్సకార సొసైటీలలో భాగస్వామ్యం కల్పించాలంటూ సోమవారం జిల్లా ప్రజావాణిలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కరాటే రమేష్, బాల్కొండ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జక్కం అశోక్, కమ్మర్ పల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిలివేరి భూమేష్, వేల్పూర్ మండల అధ్యక్షులు కుంట నవీన్, మోర్తాడ్ ముదిరాజ్ కుల సంఘ సభ్యులు, రాజ్ కళ్యాణ్, శంకర్, దేవరాజ్, అశోక్, శివ, కిషోర్, మహేష్, అవనిస్ ,కులస్తులు, సోమవారం రోజు నిజామాబాద్ లోని కలెక్టర్ ఆఫీస్కు తరలి వెళ్లి, జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో ముదిరాజ్ జిల్లా, నియోజకవర్గ, వివిధ మండలాల అధ్యక్షులు, ఆయా గ్రామాల్లోని కులస్తులు జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముదిరాజ్ కులస్తులను, బి.సి. డి. నుండి,బీ.సీ. ఏ.లోకి మారుస్తామని, అంతేకాకుండా ముదిరాజ్ కులస్తులకు మత్స్యకార సొసైటీలలో భాగస్వామ్యం కల్పిస్తామని ఎన్నికలలో హామీ ఇవ్వడం కాకుండ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చేర్చిందన్నారు.

కానీ ఇప్పటి వరకు ముదిరాజ్ కులస్తుల కు ఇచ్చిన హామీలపై,ఎటువంటి నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోలేదని వారన్నారు.అలాగే ఉమ్మడి నిజామాబాద్,ఆదిలాబాద్ జిల్లాలో తప్ప తెలంగాణలో ఉన్న అన్ని జిల్లాలలో మత్స్యకార సొసైటీ లలో, ముదిరాజులకు భాగస్వామ్యం కల్పించిందన్నారు. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా లలో కూడా మత్స కార సొసైటీ లలో భాగం కల్పించాలని, ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బీసీలలోకి వెంటనే మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసి, ముదిరాజులకు న్యాయం చేయాలని వారు కోరారు. అంతేకాకుండా ముదిరాజ్ ముదిరాజ్ కులస్తుల సంక్షేమ, అభివృద్ధి, పథకాల ఏర్పాటు చేసి అందించేందుకు, ముదిరాజ్ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ముదిరాజ్ కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నుంచి ప్రతి సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించాలని వారు కోరారు. ప్రజా ప్రభుత్వం నిలబడాలని కలెక్టర్ ను కోరడం జరిగింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లా ముదిరాజ్ కులస్తులు ఏ, పాపం చేశారని, తమను మత్సకార సొసైటీలలో ఈ రెండు జిల్లాల్లో బాగా స్వామ్యం ఎందుకు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ పథకాలను అమలు చేస్తుందని, అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ముదిరాజ్ కులస్తులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు కరాటే రమేష్ ముదిరాజ్బా ల్కొండ నియోజక ముదిరాజ్ అధ్యక్షులు జక్కం అశోక్క మ్మర్ పల్లి ముదిరాజ్ మండల అధ్యక్షులు చిలివేరి భూమేష్,వేల్పూరు మండల అధ్యక్షులు కుంట నవీన్. మోర్తాడ్ ముదిరాజ్ సంగ సభ్యులు రాజ్ కళ్యాణ్, శంకర్, దేవరాజ్ ,అశోక్, శివ ,కిషోర్, మహేష్, అవనిష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విప్లవ యోధుడు అమరుడు రాయల చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలి

**తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 22 :**

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సి.పి.ఐ.ఎం.ఎల్. మాస్ లైన్ ప్రజాపంథా కేంద్ర నాయకులు, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు అమర వీరుడు రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభను సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మోర్తాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సంస్మరణ సభలో రాయల. చంద్రశేఖర్ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి, రెండు నిముషాలు మౌనం పాటించి జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా సి. పి. ఐ. ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఎస్. సురేష్ మాట్లాడుతు.రాయల. చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎనలేని త్యాగం చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని, ఆయన పేర్కొన్నారు. అమరుడు రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకట నారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచా రని అన్నారు, ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవొద్యమంలో కొనసాగరని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీ.జే.ఎస్.ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పి డి ఎస్ యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని ఆయన



అన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు, హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ఎన్నో ఎన్ కౌంటర్ లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్ కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు. కాచనపల్లి, ముస్ని ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు. చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. ఎం.ఎల్. మాస్ లైన్ ,ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ నాయకులు సత్యక్క, కమ్మర్ పల్లి మండల కార్యదర్శి అశోక్, మోర్తాడ్ మండల నాయకులు దయల్ సింగ్, జి. పి.వర్కర్స్ దశరథ్, రాజేశ్వరి, నరసయ్య , పోషన్న, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల లో పోస్టుల మంజూరు గురించి తెలంగాణ ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ కలిసిన మండల నాయకులు

**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూలై22)**

దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పోస్టుల మంజూరు గురించి తెలంగాణ ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా తో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రావు, జంగం వీరన్న మాజీ జడ్పీటీసీ మాట్లాడురు అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరీ కళాశాల భవనం నిర్మాణం , ప్రిన్సిపల్ లెక్చరర్ లు అదనపు సిబ్బంది పోస్టులు శాంక్షన్ చేశామని త్వరలోనే బడ్జెట్ రిలీజ్ అవుతుందనీ తెలిపారు.




# ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు భూమి పూజ చేసిన బంక చందు



**హుస్నాబాద్, జూలై 22 (తెలంగాణ కెరటం ప్రతినిధి)**

శారీరక దృఢత్వం కోసం ఓపెన్ జిమ్ ల ఆవశ్యకత ఉందని హుస్నాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బంకచందు అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి, మాలపల్లి, పొట్లపల్లి, వంగరామయ్యపల్లి గ్రామాలలో ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం భూమి పూజ చేశామని బంక చందు తెలిపారు. ఒక్కొక్క జిమ్ కు రూ. 5 లక్షలు వ్యయం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, హుస్నాబాద్ మాజీ సర్పంచ్ కేడ%శీ% లింగమూర్తి తోపాటు వెన్న రాజు, హనుమాన్ల శ్రీకాంత్ రెడ్డి, రమేష్ నాయక్, కల్లేపల్లి వెంకటస్వామి, కర్ర రవీందర్ రెడ్డి, బత్తుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు సూచించారు.

**-136 ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ.**



**తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 22:**

సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న136 అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-18, ధరణి భూ సమస్యలు-36 పింఛన్లు కొరకు-08, రుణమాఫీ-07, ఇతర సమస్యలు-67 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత.



**తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జూలై(22).**

మద్దూరు గ్రామపంచాయతీ పరిధిలో చికెన్ సెంటర్లను మరియు హోటల్ పరిసరాలను ఎంపిడిఓ రామ్మోహన్, ఎంపిఓ కాజామోహినుద్దీన్ తో గ్రామ పంచాయతీ కార్యదర్శి వేంకటేశ్వర్లు కలిసి పరిశీలించారు.మన చుట్టూ పరిశీరాలను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని శుభ్రమైన నీటితో మాంసం ఉత్పత్తులను శుభ్రం చేయాలని మంచినీరు వాడుతూ ఈగలు దోమలు వాలకుండా పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని మాంస ఉత్పత్తులు మరియు వేడి వేడి ఆహార పదార్థాలు విక్రయించాలని తెలియజేశారు. లేనియెడల జరిమాన విధిస్తామని తెలియజేశారు.

# నేడు రైతు నేస్తం కార్యక్రమం




**తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూలై 22 :**

అనగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు ప్రత్తి పంటలో పురుగు మరియు తెగుళ్ళ యాజమాన్యం పై " రైతు నేస్తం కార్యక్రమం " బెజ్జంకి రైతు వేదిక లో దృశ్య శ్రవణ మాధ్యమం ( వీడియో కాన్ఫరెన్స్ ) ద్వారా డాక్టర్ బి. రాంప్రసాద్ మరియు టి.కిరణ్ బాబు, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం నుండి నిర్వహిస్తారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మండల వ్యవసాయాధికారి సంతోష్ కోరారు.

# రామంచలో ముగిసిన ఉర్సు ఉత్సవాలు

**-పెద్ద ఎత్తున హాజరైన భక్తులు..**



**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూలై 22**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో ఉర్సు ఉత్సవాలు సోమవారంతో వైభవంగా ముగిసాయి.దర్గా నిర్వాకుడు మహమ్మద్ కరీంఖాన్ ఆధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోనే రెండో అతిపెద్దదిగా పేరు ఉన్న ఈ దర్గాను దర్శించుకునేందుకు కరీంనగర్,సిద్దిపేట,వరంగల్ ఖమ్మం, మంచిర్యాల జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.అర్ధరాత్రి జరిగిన సందల్ ఊరేగింపులో రామంచ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు,మండలాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేసినట్లు కరీం ఖాన్ చెప్పారు.రామంచ దర్గా అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధి కురిసి,పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జాతీయ జెండా పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూలై 22 :**

మండల కేంద్రం లోని సామాజిక సేవా సంస్థ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, 22 జులై 1947 న జాతీయ పతాకం అమోదించిన రోజును పురస్కరించుకొని, సోమవారం రోజున మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో జాతీయ జెండా రూపకల్పన, మూడు రంగుల విశిష్టత, అశోక చక్రం ప్రాధాన్యత గురించి, భారతీయులు గర్వంగా జరుపుకొనే జాతీయ పండుగల సమయంలో జెండా ఆవిష్కరణ గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారోజు శంకరా చారి, కార్యదర్శి బెజుగం విశ్వ ప్రసాద్, సభ్యులు డాక్టర్ జానకి రాములు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**-సుమారు 740 గ్రాముల ఎండు గంజాయి లభ్యం**

**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 22:**



కామారెడ్డి పట్టణంలో అశోక్ నగర్ కాలనీ చెందిన కుంభాల రాజేష్ యాదవ్ అనే వ్యక్తి గత కొంతకాలం నుండి నిషేధిత గంజాయిని హైదరాబాదు మరియు చుట్టు పక్కల ప్రాంతాల నుండి తీసుకువచ్చి కామారెడ్డి పట్టణంలో అతనికి తెలిసిన వారికి, స్నేహితులకు మరియు ఇతరులకు అమ్ముతూ జులాయిగా తిరుగుతున్నాడు. అయితే ఇతని కదలికలపై అనుమానంతో మరియు సరైన సమాచారంతో ఉదయం ఎనిమిది గంటలకు కామారెడ్డి బస్టాండ్ వద్ద ఎస్ఐ రాజారాం మరియు సిబ్బంది రాజేష్ యాదవ్ ని పట్టుకోగా, అతని వద్ద సుమారు 740 గ్రాముల ఎండు గంజాయి లభించింది. వెంటనే అతనినీ పీఎస్ కి తీసుకువచ్చి విచారణ చేయగా, చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. అంతేగాక ఇతడు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపుగా ఏడు నుంచి ఎనిమిది కేసులలో నేరస్తుడిగా ఉన్నాడు. ఇతని ద్వారా గంజాయి స్వీకరించిన వారిని మరియు ఇతడు ఎక్కడ నుండి గంజాయి కొనుక్కొని వచ్చిన విషయాలు తదుపరి విచారణలో తెలుసుకోవడం జరుగుతుంది.. ఇతడిని అరెస్టు చేసి గౌరవ న్యాయస్థానం ముందర హాజరపరిచి జైలుకు పంపనైనది.. ముఖ్యంగా కామారెడ్డి పట్టణ ప్రజలకు విన్నపం ఏమనగా, మీకు గాని, మీకు పరిచయం ఉన్న వ్యక్తులకు గాని, లేదా మన కుటుంబ సభ్యులకు గానీ గంజాయి కి సంబంధించిన ఏమైనా చెడు అలవాట్లు ఉంటే, వెంటనే వాటిని మాన్పించాల్సిందిగా, అదేవిధంగా వారికి సరైన కౌన్సిలింగ్ ను ఇప్పించాల్సిందిగా మరియు గంజాయి అమ్మిన వారి సమాచారం గానీ లేదా ఎవరైనా మనకు తెలిసిన వారు గంజాయిని అమ్ముతున్నారని లేదా కొంటున్నారని తెలిసినా కూడా వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.. తద్వారా కామారెడ్డి పట్టణంలో మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో, కామారెడ్డి

# హత్య కేసుల్లో నిందితులపై పిడి యాక్ట్ నమోదు

**– నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**
**– డిఎస్పి ఉమామహేశ్వరరావు**




**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,22 :**
గతంలో హత్యలు చేసిన వారిపై పిడి ఆక్ట్ నమోదు చేసినట్లు మెట్పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపారు. డీఎస్పీ ఉమామహేశ్వర రావు తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల పట్టణ, పరిసర ప్రాంతాలలో గత కొంత కాలం నుండి జరిగిన హత్య కేసులలో, సుపారి హత్య కేసులు, బలవంతపు వసూళ్ల కేసులలో నిందితులైన విత్తనాల నాగరాజు (40), గుడ్ల విశాల్ (26) కోరుట్లకు చెందిన ఇద్దరు వ్యక్తులపై జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పిడి యాక్ట్ నమోదు చేసినట్లు వెల్లడించారు. కాగా సోమవారం అధికారికంగా ఈ ఇద్దరిపై పిడి యాక్ట్ ప్రభుత్వంచే ధ్రువీకరించినట్లు తెలిపారు. ప్రస్తుతం వీరిద్దరూ చర్లపల్లి జైలు హైదరాబాద్ లో ఉన్నారు. వీరిని కోరుట్ల పోలీసు స్టేషన్ లో %cr.no.133/2024 u/s 307,364-A, 384 r/w34 IPC,Sec 25(1)(A) of indian arms act%, ఇతర మూడు కేసులను ప్రాథమికంగా తీసుకొని పిడి యాక్ట్ నమోదు చేశారు. వీరిపై పిడి యాక్ట్ నమోదు చేయుటకు కృషి చేసిన కోరుట్ల సిఐ సురేష్,ఎస్ఐ కిరణ్ కుమార్ లను మెట్పల్లి డిఎస్పీ ఉమమహేశ్వర రావు అభినందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడ హెచ్చరించారు.

# బిఎస్పీ పార్టీ చెన్నూర్ అభ్యర్థి గా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ నియామకం




**తెలంగాణ కెరటం, జూలై 23, మందమర్రి**
బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ ) రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ అనుమతి తో రాష్ట్ర కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదసి రవీందర్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కట్ట పవన్ కుమార్ ఆదేశాలతో బహుజన సమాజ్ పార్టీ బిఎస్పీ )లో ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ని చేర్చుకున్నట్లు ఒక ప్రకటన లో తెలిపినారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించడం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు అప్పగించిన బహుజన సమాజ్ పార్టీ –క్రీ.శే. కాన్సిరాం ప్రణాళికలో కుమారి మాయావతి ప్రణాళికలో రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఆదేశాలతో రాష్ట్ర కార్యదర్శి కాదాశి రవీందర్ సూచనలతో జిల్లా అధ్యక్షుడు కట్ట పవన్ కుమార్ ఆదేశాలతో చెన్నూరు నియోజకవర్గం లో రాబోయే రోజులలో బహుజనుల కోసం పోరాటం చేస్తానని బిఎస్పి పార్టీ జెండా ఎగరవేస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో చెన్నూరు నియోజకవర్గంలో పోటీలో ఉంటుందని నా వంతుగా బిఎస్పీ జెండా ను గడప గడపకు తీసుకొని వెళ్తానని ప్రకటిస్తున్నానని అన్నారు.

# మద్నూర్ తహసిల్దార్ కు బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు విజ్ఞాపన పత్రం అందజేత



**తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని మద్నూర్ మండల తాసిల్దార్ కు సోమవారం నాడు బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జుక్కల్ అసెంబ్లీ కన్వీనర్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 20 23 ఎలక్షన్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తేప్ప వార్ తుకారం, ఓబిసి అధ్యక్షులు దిలీప్, బాలకిషన్, వెంకట్ తదిరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లీకేజీ టార్గెట్ ను త్వరగాగతిన పూర్తి చేయాలి - కలెక్టర్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 22:**
కామారెడ్డి: సోమవారం రోజున కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ డి ఆర్ డి ఎ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్నటువంటి బ్యాంకు లీకేజీ టార్గెట్ ను త్వరగాగతిన నెలల వారీగా అన్ని మండలాల్లో పూర్తి చేయాలని డి ఆర్ డి ఎ పి డి చందర్ ను ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే మహిళా శక్తి లో భాగంగా గుర్తించిన అన్ని రకాల యాక్టివిటీలు మరియు గ్రౌండింగ్ కూడా పూర్తి చేయాలని తెలపడం జరిగింది. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పిడి చందర్ మరియు డిపిఎం రమేష్ , రవీందర్,సుధాకర్ ,వకుళ తదితులు హాజరయ్యారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్.

**తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 22:**
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.
సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.
ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు. అలాగే జిల్లాలో అనుమాస్పదన వ్యక్తులు కనబడినా,




సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వచ్చిన,గంజాయి విక్రయం జరుగుతున్నా లేదా రవాణా చేస్తున్న, వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కి ఫోన్ చేయవచ్చు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. జిల్లా ప్రజల సమస్యల నివారించడానికి మరియు వారి సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్




**తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 22:**
ఎకనామిక్ సర్వే ఎ దిల్లీ: కేంద్రమంత్రి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి మంగళవారం బడ్జెట్ సమర్పించనున్న వేళ సోమవారం ఆర్థిక సర్వేను సభ ముందుంచారు. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని కూడా సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950–51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది.ఆర్థిక సర్వేలోని ముఖ్యాంశాలు 2024–25 ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థికం 6.5 నుంచి 7 శాతం వృద్ధిని నమోదు చేయొచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు కొనసాగినా దేశీయ వృద్ధి చోదకాలు ఆర్థికానికి అండగా నిలిచాయి.దేశంలో ఆర్థిక వ్యవస్థ మున్ముందు వృద్ధిలో ముందుకు దూసుకెళ్లనుంది..అంతర్జాతీయ భౌగోళిక పరిణామాలు, వాటి ప్రభావం ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయాలను ప్రభావితం చేయొచ్చు.ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.కార్పొరేట్, బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్స్ బలంగా ఉన్నాయి. ప్రైవేటు పెట్టుబడుల వృద్ధికి ఇది దోహదం చేస్తుంది.భారత వృద్ధిలో క్యాపిటల్ మార్కెట్‌లది కీలకపాత్ర. భౌగోళిక రాజకీయ, ఆర్థిక పరిణామాలను తట్టుకోలదని ఆర్థిక సర్వే అభిప్రాయం.పెరిగిన చైనా ఎఫ్‌డీఐలు ప్రపంచంలో భారత సప్లయ్ చైన్‌లో భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు ఎగుమతులకు ఊతమివ్వడానికి సహాయపడుతుంది.దేశంలో నిరుద్యోగిత తగ్గుముఖం పట్టింది. 2022–23 నాటికి నిరుద్యోగిత రేటు 3.2 శాతానికి తగ్గింది.ఆటోమొబైల్ రంగంలో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం వల్ల రూ.67,690 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో రూ.14వేల కోట్లు కార్యరూపం దాల్చాయి.

# మెదక్ వైద్య కళాశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.

**తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 22:**
ఈనెల 25న ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు మెదక్ ప్రభుత్వ వైద్యశాలలో ఇంటర్వ్యూలు నిర్వహణ.మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలలో గౌరవ వేతన కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రొఫెసర్లు–25, అసోసియేట్ ప్రొఫెసర్లు–28, అసిస్టెంట్ ప్రొఫెసర్లు–56 భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రవీంద్ర కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పోస్ట్ కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎండి /ఎ%శ%ఎస్/ డిఎన్బి, పీజీ డిగ్రీలో సాధించిన మార్కులు ట్యూటర్ పోస్టులకు ఎంబీబీఎస్ లో సాధించిన మార్కులు అర్హత పరీక్షలో 50 శాతం మార్కులు పరిగణలోకి తీసుకుంటామని ఆర్ఓఆర్ ను అనుసరిస్తారని తెలిపారు .
ట్యూటర్ సీనియర్ రెసిడెంట్ పోస్టులకు దరఖాస్తుదారుడి వయసు%ఎ%31 –3 –2025 నాటికి 45 ఏళ్లలోపు ఉండాలని స్థానికేతర అభ్యర్థుల కంటే స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రొఫెసర్ల వేతనం నెలకు 1,90,000 ఉంటుందని, అసోసియేట్ ప్రొఫెసర్ల వేతనం–నెలకు–1,50,000 , అసిస్టెంట్ ప్రొఫెసర్ల వేతనం నెలకు–1,25000 ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెదక్ జిల్లా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం ఆధీనంలో పనిచేయడానికి 31. 3 .2025 వరకు వేతనం ప్రాతిపదికన ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పోస్టులు నియామకం చేస్తున్నట్లు



చెప్పారు.స్థానికేతర అభ్యర్థుల కంటే స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. బయటి రాష్ట్ర అభ్యర్థుల తమ నియామకాన్ని ధ్రువీకరించడానికి ఎంపికైన వారం రోజుల్లోగా తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ నుండి తమ అర్హతను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఒరిజినల్ అకాడమిక్ సర్టిఫికెట్లు పాస్పోర్ట్ సైజ్ ఫోటో రెండు సెట్లు అకాడమిక్ సర్టిఫికెట్ల ఫోటో కాపీలతో ఈనెల 25వ తారీకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 04 గంటల వరకు మెదక్ జిల్లా ప్రభుత్వాస్పత్రిలోని పర్యవేక్షక ఛాంబర్లో ఇంటర్వ్యూలు హాజరుకావాలని చెప్పారు.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలి, ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చాలి.

**–అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సమీక్షలు నిర్వహిస్తూ పనుల్లో వేగం పెంచాలి.**
**–వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ పథకాల పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించిన.**
**–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

**తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 22:**
అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారంఐడి ఓ సి కార్యాలయపు సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించిన అనంతరం వివిధ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పురోగతి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం జిల్లా అధికారులు సంబంధిత శాఖల పనితీరు రివ్యూలు క్షేత్రస్థాయి పర్యటనలు, డెంగ్యూ మలేరియా వ్యాధులు సాగకుండా ప్రజలను రక్షించడం, వన మహోత్సవ కార్యక్రమం, మహిళా శక్తి పథకం, మన ఊరు మనబడి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఎడ్యుకేషన్, వాటర్ సప్లై శానిటేషన్ తదితర అంశాలు మౌలిక సదుపాయాలు కల్పన, శాఖాపరమై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యటించి లోటుపాట్లను సవరించుకొని ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు డెంగ్యూ మలేరియా ప్రజలకు సోకకుండా పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలన్నారు ఇందుకు గాను ఆశ ఏఎన్ఎం, పంచాయతీ సెక్రెటరీ నిబద్ధతతో పనిచేయలన్నారు వనమహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందని




లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.మహిళా శక్తి పథకం పగడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా చేపట్టిన పనులు పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ సంబంధించి స్థల పరిశీలన సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు నూరు శాతం అందించినప్పుడే ఉత్తమ పాలన అందించిన వారమవుతామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు సంబంధిత వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 22**
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లు మండల తాసిల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ మరియు మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్.




**తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.
సోమవారం కలెక్టరేట్లోని ప్రజావాణి సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.
ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 49 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట, వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ మధుమోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన గ్రామ పంచాయతీ. కార్యదర్శులు



**తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 22 :**
నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని మూడు గ్రామపంచాయతీలకు చెందిన ముగ్గురు కార్యదర్శులు బదిలీపై సోమవారం రోజు వెళ్తున్నారని, ఎరుగట్ల మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎం.పీ.ఓ. శివ చరణ్ తెలిపారు. ఎయిర్ గట్ల మండలంలోని తడపాకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా శ్రీకాంత్ విధులు నిర్వర్తించారని, బదిలీపై ఈరోజు మెండోరా మండలం గ్రామ పంచాయతీ కార్యదర్శి గా బదిలీపై వెళ్తున్నారని వారు తెలిపారు. గుమ్మిరాల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన భార్గవ్ మెండోల మండలం ఎల్కటూరు గ్రామానికి బదిలీపై వెళ్తున్నారని వారన్నారు. దోంచంద గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన రాకేష్ బదిలీపై భీంగల్ మండలం లోని లింగాపూర్ గ్రామపంచాయతీకి కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్నారని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏం పి ఓ శివచరణ్ లు తెలిపారు. బదిలీపై వెళ్తున్న కార్యదర్శులు ఆయా గ్రామాల ప్రజలకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని ఏరుగట్ల మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎం.పీ. ఓ. శివ చరణ్, కొనియాడారు. బదిలీలు సహజమేనని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తే గుర్తింపు దానంతట,అదే లభిస్తుందని మండల అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న కార్యదర్శులకు ఏరుగట్ల మండలఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ శివ చరణ్ ను బదిలీపై వెళ్లిన కార్యదర్శులకు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు




**తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 22 :**
బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కరీంనగర్ మాజీ ఎంపీ, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, బోయినిపల్లి వినోద్ కుమార్ గారు మలిదశ తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి అడుగుజాడల్లో నడుస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 32 రాజకీయ పార్టీలను ఒప్పించటంలో కీలక పాత్ర పోషించాడని న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలు చేశారని, కరీంనగర్ ఎంపీ గా ఉన్నపుడు స్మార్ట్ సిటీ తీసుకువచ్చారని, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కోసం పోరాడారని, భవిష్యత్ లో ఉన్నత పదవులు చేపట్టాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బిచ్కుంద మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బదిలీ

**తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 22**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని గుండెనెమ్లి, మెక్కా చిన్న దడిగి, వత్లాపూర్, దౌల్తాపూర్, కందర్ పల్లి గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీ అయినట్లు బిచ్కుంద మండల ఇన్చార్జి ఎంపీడీవో గోపాలకృష్ణ తెలిపారు. అదేవిధంగా బిచ్కుంద ఎంపీ ఓ మెహబూబ్, ఏ ఈ ఈ మధుసూదన్, జూనియర్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్ తదితరులు బదిలీ అయినట్లు ఆయన తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- మానవత్వం చాటిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 22 :**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన పట్నం పెంటన్న అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి మృతుని కుటుంబానికి మానవత్వంతో 5000/- రూపాయల ఆర్థిక సహాయం కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. పెంటన్న మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించి, వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ బాలచంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్, దయ్యాల శేఖర్, సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, గుండెల ఆంజనేయులు, దయ్యాల రమేష్, పట్నం సత్యన్న, వివేక్, రామచంద్రయ్య, మహేష్ రెడ్డి, నాగభూషణ్, కొండన్న, సుధాకర్, బండి చంద్రన్న, తదితరులు పాల్గొన్నారు.

# సారాకు ఉపయోగపడే నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు.



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 22):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోగల రంగాపూర్ గ్రామంలో పక్కా సమాచారం మేరకు సోమవారం ఎక్సైజ్ అధికారులు నాటు సారాకు ఉపయోగపడే నల్ల బెల్లం డంపును స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 1500 కేజీల నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా నల్ల బెల్లం వ్యాపారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉష, నవీన్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు కుర్చీలు పంపిణీ చేసిన లయన్స్



**తెలంగాణ కెరటం న్యూస్ చేగుంట మండల ప్రతినిధి 22 07 2024**
చేగుంట మండల కేంద్రంలోని రెడ్డిపల్లీ కాలనిలో అంగన్వాడి కేంద్రంకు లయన్ ఏస్ వి మార్ట్ గోపి సహకారంతో 26 మంది చిన్నారులకు 26 కుర్చీలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఆకుల సుఖేందర్,క్లబ్ సెక్రటరీ రజనకు రామచంద్రం,ఏస్ వి మార్ట్ గోపి,క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కంతి రమేష్ ,అంగన్వాడి టీచర్ సురేఖ,కలని వాసులు మహేష్,జగతి,కారొబర్ నాగరాజు తదిరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 91 ఫిర్యాదులు: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 22:**
కామారెడ్డి లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 91 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. ఫిర్యా దులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను శాఖల వారీగా పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెంచు బాలబాలికలను పనుల నుండి విముక్తి కల్పించాలి.

**-చెంచు బాలబాలికలను పనుల్లో పెట్టే వారిపై కఠిన చర్యలు చేపట్టాలి.**
**-జిల్లాలో,చెంచు పెంటల్లో సాంస్కృతిక కళాకారులతో అవగాహన కల్పించాలి.**
**-బాల్య వివాహాలు జరగకుండా చూడాలి.**
**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

**తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 22):**
జిల్లాలోని 88 చెంచు పెంటల్లోని బడి ఈడు చెంచు బాల బాలికలు వివిధ రకాల పనుల్లో పనిచేస్తున్న చెంచు బాల బాలికలను గుర్తించి వారిని బడుల్లో చేర్పించి, వారికి మెరుగైన విద్యను అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడి తో కలిసి బడి ఈడు కలిగిన చెంచు పిల్లలను బాల కార్మిక పనుల నుండి విముక్తి కల్పించి, మెరుగైన విద్యను అందించేందుకు స్త్రీ శిశు సంక్షేమ, లేబర్, ఐటిడిఏ అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
నాగర్ కర్నూల్ జిల్లాలోని 88 చెంచుపెంటల్లో నివసిస్తున్న చెంచు పిల్లలను వివిధ రకాల పనుల్లో పనిచేయిస్తున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చెంచు పిల్లలతో పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ, సాంస్కృతిక సారథి కళాకారులతో అన్ని చెంచుపెంటల్లో నివసిస్తున్న చెంచు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, వారికి చైతన్యపరచి, అనువైన పాఠశాలల్లో నమోదు చేయించేలా కృషి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనేక మంది చెంచు బాలలు పాఠశాలలకు దూరమై బాలకార్మికులుగా దుర్భర జీవితాలను గడుపుతున్న రానే సమాచారం తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు.తక్కువ మొత్తంతో డబ్బుతో చెంచు బాలల తల్లిదండ్రులను లోపర్చుకొని వివిధ రకాల పనుల నిమిత్తం పిల్లలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, అట్టి వాటిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా తల్లిదండ్రులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, పిల్లల చదువుకు కావలసిన వసతుల సమకూర్చడంతో పాటు వారికి కావలసిన దుస్తులు ఇతర అవసరాలను జిల్లా యంత్రాంగం తరపున



ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ సూచించారు.లేబర్ చట్టాలతోపాటు ముస్కాన్ చట్టాలను అవలంబించి చెంచు బాల బాలికలను పనుల నుండి విముక్తి కల్పించి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసేలా అధికారులు కృత నిశ్చయంతోకృషిచేయాలన్నారు. పిల్లలను పనుల నుంచి విముక్తి కల్పించి బడుల్లో చేర్పించిన తర్వాత వారిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. చెంచు బాలికలకు బాల్య వివాహాలు జరగకుండా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు పిల్లల విద్యా అవసరాలను గుర్తించేలా అవగాహన కల్పించడమే శాఖల అధికారుల ప్రథమ కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. ముస్కాన్ ద్వారా నిర్వహించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముస్కాన్ తరహాలోనే చెంచు బాల బాలికలను పనుల నుంచి విముక్తి కల్పించి వారికి మెరుగైన విద్యను అందించేలా కృషి చేయాలని కోరారు. ఎలాంటి ఆశ్రమం, నిరాధారణకు లోనైనా పిల్లలను, గుర్తించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని శాఖలు సమిష్టితో పని చేయాలని అన్నారు. రెస్క్యూ సిబ్బంది వృత్తిపరమైన, వ్యక్తిగతమైన బాధ్యతగా శ్రద్ధతో పనిచేసి పిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. జిల్లాలో వీధి బాలలు, వీక్షణను చేస్తున్న వారు లేకుండా కృషిచేసి మంచి సమాజాన్ని నిర్మించేందుకు కంకణ బద్ధులం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణ్ రావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలం గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చాడ ప్రభాకర్ రెడ్డి సేవలు మరువలేనివి

**-రేకొండలో ఘనంగా మాజీఎంపీపీ ప్రభాకర్ రెడ్డి వర్ధంతి వేడుకలు**

**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 22**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మాజీ ఎంపీపీ చాడ ప్రభాకర్ రెడ్డి మండల ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భోయిని అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మాజీ జెడ్పిటిసి అందే స్వామి, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి అన్నారు.మండలంలోని రేకొండ గ్రామంలో స్వర్గీయ మాజీఎంపీపీ చాడ ప్రభాకర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి అతని విగ్రహం వద్ద పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి చిన్నతనం నుండి సేవాభావం కలిగి, అనేక మందిని చేయూతను అందించాడని అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేవారని ప్రతియేట ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు పారితోషకం అందజేసే వారిని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభాకర్ రెడ్డికి జిల్లాలోని మంచి గుర్తింపు ఉందని అన్నారు. వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని కొనియాడారు. వారి కుమారులు సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి,చాడ మురలీధర్ రెడ్డి సొంత గ్రామంలోని పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి ఆశయాలను వారి కుమారులు ముందుకు



తీసుకెళ్తున్నారని అన్నారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీగా ఎంపీపీగా మండలానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పరకాల కొండయ్య, తమ్మిశెట్టి రవీందర్, మండల కొమురయ్య, బోయిని పటేల్, సూరం ఐలయ్య, విలాసాగరం అంజయ్య, మొగిలి ఓదెలు, మోర ప్రవీణ్, బోయిని సంజీవ్,చాడ వీరారెడ్డి, నారాయణరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూసీ నది ప్రక్షాళనకు సహకరించండి

**-జంట జలాశయాలకు గోదావరి జలాల తరలింపునకూ నిధులివ్వండి**
**-కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి**

**తెలంగాణ కెరటం క్రైమ్ ప్రతినిధి జులై22**
♦ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిశారు.
♦ కాలుష్య బారిన పడి మురికి కూపంగా మారిన మూసీని శుద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిన బృహత్తర ప్రణాళిక గురించి ఈ సందర్భంగా సీఎం వివరించారు.
♦ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆవశ్యతను వివరిస్తూ మూసీ మురికి నీటి శుద్ధి పనులకు రూ. 4 వేల కోట్లు, గోదావరి నదీ జలాలతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లను నింపే పనుల కోసం రూ. 6 వేల కోట్లు కేటాయించాలని కోరారు.
♦ జంట నగరాలకు సంబంధించి ఈ రెండు జలాశయాలను గోదావరి జలాలతో నింపితే హైదరాబాద్ నీటి కొరత తీరుతుందని కేంద్ర మంత్రికి



సీఎం వివరించారు.
♦ జాతీయ స్థాయిలో జల్ జీవన్ మిషన్ 2019 లో ప్రారంభమైనప్పటికీ ఈ పథకం కింద తెలంగాణకు ఇంతవరకు నిధులు ఇవ్వలేదని గుర్తుచేస్తూ ఈ ఏడాది నుంచి నిధులు కేటాయించాలని కోరారు.
♦ తెలంగాణలో 7.85 లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని ఇందుకోసం పీఎంఏవై (అర్బన్ మరియు రూరల్) కింద చేపట్టే నల్లా కనెక్షన్ల కోసం రూ. 16.100 కోట్ల వ్యయం అవుతుందని ముఖ్యమంత్రి వివరించారు.

# వికలాంగులను కించ పరిచే విదంగా మాట్లాడిన ఐఏఎస్ స్మిత సభర్వాల్ పై చర్య తీసుకోవాలి

**-వికలాంగులకు రిజర్వేషన్ అవసరం లేదని చెప్పే హక్కు ఆమెకు ఎక్కడిది?**
**-2016 ఆర్పిడబ్ల్యూడి రాష్ట్ర కమిషనర్ కు వాట్సాప్ ద్వారా పిర్యాదు**
**-ఎన్పిఆర్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎండీ సజీద్**




**దుబ్బాక:జూలై22,(తెలంగాణ కెరటం)**
వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్పై చర్య తీసుకోవాలని, 2016 ఆర్పిడబ్ల్యూడి చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని ఎన్పిఆర్డి తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. ఎన్పిఆర్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎండీ సజీద్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్లలో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించడం ఆమె అవివేకనికి నిదర్శనం అన్నారు.కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్ట్ తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారు. ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదు.వికలాంగుల మనోభావాలు దెబ్బతినెలా ప్రవర్తించిన స్మిత సభర్వాల్ వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పాలన్నారు.స్మిత సభర్వాల్ అహంకార పూరితంగా ట్విట్టర్ లో పోస్ట్ పెట్టినారు.స్మిత సభర్వాల్ వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమె పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నమన్నారు.ఆమె ప్రకటన వికలాంగుల హక్కుల చట్టం, 2016 యొక్క మార్గదర్శక సూత్రాలైన సమానత్వం మరియు వివక్ష కు వ్యతిరేకంగా ఉంది.వృత్తిలో విజయం సాధించిన వైకల్యాలున్న అనేక మంది సర్జన్లు ఉన్నారు. వారిలో ఒకరు ముంబైకి చెందిన ఆంకాలజిస్ట్ డాక్టర్" సురేష్ అద్వానీ.వికలాంగులను కించపరిచే విదంగా పోస్ట్ చేసిన ఐఏఎస్ స్మిత సభర్వాల్ పై చర్య తీసుకోవాలని 2016 ఆర్పిడబ్ల్యూడి రాష్ట్ర కమిషనర్ కు వాట్సాప్ ద్వారా పిర్యాదు చేయడం జరిగింది అని ఎన్పిఆర్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎండీ సజీద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 22:**
అగ్రికల్చర్ మేనేజింగ్ కోర్స్ పూర్తి చేసిన వారికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... కోర్సు పూర్తి చేసిన వారు ఫర్టిలైజర్ షాపులు నడపాలని చెప్పారు. విత్తనాలు పురుగుల మందులు పై అవగాహన ఉండాలన్న ఉద్దేశంతో ఇలాంటి కోర్సు చదివించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ భాగ్యలక్ష్మి ఉన్నారు.

## కామారెడ్డి. జిల్లా క్రీడల, యువజన సర్వీసుల శాఖ అధికారిగా కె ఎస్. జగన్నాథం బాధ్యతలు స్వీకరణ



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 22:**
జిల్లా క్రీడల, యువజన సర్వీసుల శాఖ అధికారిగా కెఎస్ జగన్నాథం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతవరకు హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో క్రీడల యువజన సర్వీసుల విభాగంలో అధికారిగా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. కామారెడ్డిలో ఇంతవరకు పనిచేసిన దామోదర్ రెడ్డి మెదక్ జిల్లా క్రీడల, యువజన సర్వీసుల శాఖ అధికారిగా బదిలీపై వెళ్లారు. జిల్లా క్రీడల అధికారి జగన్నాథం. కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్

**-నిందితున్ని రిమాండ్ చేసిన ఇన్స్పెక్టర్**



**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి**
టూ టౌన్ ఇన్స్పెక్టర్ కేసు యొక్క వివరాలు తెలియపరుస్తూ నేరస్తుడైన వల్లపు భాస్కర్ ,తండ్రి రంగయ్య. వయస్సు 29 సంవత్సరాలు. కులం వడ్డెర వృత్తి ట్రాక్టర్ డ్రైవర్ నివాసం చౌదారం గ్రామం మండలం చిన్నకోడూర్ జిల్లా సిద్దిపేట నివాసితుడు. గత ఐదు సంవత్సరాల నుండి జల్సా జీవితం గడపడం కోసం దొంగతనాలు చేయుటకు అలవాటు పడి చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ ఏరియాలో సిద్దిపేట టూ టౌన్ ఏరియాలో దొంగతనాలు చేసినాడని ఈరోజు తేదీ 22 7 2024 నాడు మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో నేరస్తుడైన వల్లపు భాస్కర్ మళ్ళీ దొంగతనం చేయుటకు నెహ్రూ పార్క్ ఏరియా సిద్దిపేటలో తిరుగుతుండగా అనుమానంతో పోలీసు వారు పట్టుకొని విచారించగా తను నవంబర్ 2023 నెలలో గుండ్ల చెరువులోని ఒక తాళం వేసిన ఇంట్లో 60 వేల రూపాయలు మరియు మార్చ్ నెలలో పాత బస్టాండ్ ప్రక్కన గల పెట్రోల్ బంక్ లో నుండి 5300 మరియు శ్రీనివాస్ నగర్ సిద్దిపేటలోని ఆటో స్పేర్ మొబైల్ షాప్ లో నుండి జూలై నెలలో 65 వేల రూపాయలు దొంగిలించినానని ఒప్పుకోగా వెంటనే నిందితుడైన భాస్కర్ ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినామని ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు

## ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 22:**
చేర్యాల పట్టణంలోని స్థానిక వాసవి గార్డెన్ లో సోమవారం పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం జరిగింది. అధ్యక్షులుగా వంగపల్లి శ్రీనివాస్ గుప్త, ప్రధానకార్యదర్శిగా ఉప్పల నాగరాజ్ గుప్త,కోశాధికారిగా తెరాల శ్రీనివాస్ గుప్త లతో పాటుగా చేర్యాల పట్టణ మహిళ విభాగం అధ్యక్షులుగా తోట పద్మ, ప్రధాన కార్యదర్శి భాశెట్టి శోభారాణి, కోశాధికారి బుస్సా మాధవి అలాగే యువజన విభాగం అధ్యక్షులుగా ఓరుగంటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి శ్రీనివాస్, కోశాధికారి పిన్న సంతోష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. కార్యవర్గ సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్ గుప్త, సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్ గుప్త, జిల్లా కార్యదర్శి తడక లింగం గుప్త, జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు మాడిశెట్టి హేమలత, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు రావికంటీ చంద్రశేఖర్ గుప్త, సిద్దిపేట జిల్లా కోశాధికారి అత్తెల్లి లక్ష్మయ్య

# మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు రూ.పది వేల కోట్లు కేటాయించడి....



విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే వినియోగదారులు రూ.500 చెల్లించి సిలిండర్ తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ముందుగానే రాయితీని తాము ఓఎంసీలకు చెల్లిస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. అలా వీలుకాని పక్షంలో వినియోగదారులకు తమ ప్రభుత్వం చెల్లించే సబ్సిడీని 48 గంటల్లోపు అందేలా చూడాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

### పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి..

ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నుంచి రావల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. 2014-15 ఖరీఫ్ కాలంలో అదనపు లెవీ సేకరణకు సంబంధించి రూ. 1468.94 కోట్ల రాయితీని పెండింగ్‌లో పెట్టారని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. అందుకు సంబంధించిన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని గుర్తు చేశారు. అందువలన బకాయిపడిన ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన 89,987.730 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రి పూరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అలాగే 2021 మే నుంచి 2022 మార్చి వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఖమ్మం, జహీరాబాద్ ఎంపీలు రామసహాయం రఘురామిరెడ్డి, సురేష్ షెట్కార్, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

# మరో మూడు రోజుల పాటు వర్షాలు, జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేసిన సి.ఎస్ శాంతి కుమారి

హైదరాబాద్, జూలై 22 :: రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించినందున అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు. రాష్ట్రంలో గత వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం సమీక్షిస్తున్నారని, జిల్లాల్లో ఏవిధమైన ప్రాణ నష్టం తోపాటు ఆస్తి నష్టం కూడా కలుగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముందుగానే, పునరావాస కేంద్రాల ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలని, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, అగ్నిమాపక శాఖ, NDRF, SDRF తదితర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్లకు సూచించారు. డీజీపీ జితేందర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా లు కూడా ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వల్ల పలు చెరువులు, కుంటలు నిండాయని, అవి తెగకుండా తగు ముందు జాగ్రత చర్యలు చేపట్టాలని అన్నారు. ఇప్పటికే, ముందస్తు జాగ్రత్తలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఏదైనా అత్యవసర సహాయం కావాలన్నా తమను ఏ సమయంలో నైనా సంప్రదించాలని జిల్లా కలెక్టర్లకు సి.ఎస్ సూచించారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలు, చెరువు కట్టలు తదితర ప్రాంతాల వద్ద జాగ్రత చర్యలు చేపట్టాలన్నారు. పారే వాగులను ఎవరూ దాటకుండా ఆయా ప్రాంతాలలో తగు బందో బస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, రాష్ట్రం లోని అందరు పోలీస్ కమీషనర్లు, ఎస్.పీ లు జిల్లా కలెక్టర్ తోపాటు ఇతర ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నారని తెలియచేసారు. ఇప్పటివరకు ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని, పోలీస్ అధికారులందరూ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా మాట్లాడుతూ, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో మూడు రోజుల పాటు ఒక మోస్తరు నుండి, భారీ వర్షాలతో పాటు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కురిసే అవకాశముందని తెలిపారు. భద్రాచలం వద్ద ఇప్పటికే రెండవ ప్రమాద హెచ్చరిక ను



ప్రకటించామని, 53 అడుగులకు చేరితే మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అన్నారు. ఇప్పటికే జిల్లాల్లో దెబ్బతిన్న నివాస గృహాలు, ఇతర నష్టాలపై ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఏవిధమైన అనుకోని సంఘటలు ఎదురైతే, ఎదుర్కోవడానికి NDRF, SDRF బృందాలను సిద్ధంగా ఉంచామని తెలియచేసారు. అన్ని మండలాలలో మండలాల వారీగా అధికారుల బృందాలను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉన్నామని ములుగు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతీ గ్రామంలో ప్రత్యేకంగా ఒక సమాచార అధికారిని గుర్తించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అన్నారు. దాదాపు వంద కిలోమీటర్ల విస్తీర్ణంలో ములుగు జిల్లాలో గోదావరి పరీవాహక ప్రాంతం ఉందని, 77 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి ముందస్తు జాగ్రత్తలను చేపట్టామని వివరించారు. జిల్లాల వారీగా వరదలు, వర్షాల ప్రభావం పై సి.ఎస్, ఆయా జిల్లాల కలెక్టర్ల, %జూం/గ్రా% లతో సమీక్షించారు. క్షేత్రస్థాయి అధికారులంతా తమతమ ప్రాంతాల్లో అందుబాటులో ఉండి పరిస్థితికనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని, వీలైనంత వేగంగా స్పందించాలని కోరారు. ఎలాంటి అలసత్యం దృష్టికి వచ్చిన తగు చర్యలుంటాయని పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో కలెక్టర్లు, %జూం, గ్రాం%, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, కమీషనర్ పాల్గొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు తమ ప్రాంతంలో పరిస్థితిని, తీసుకుంటున్న చర్యలు తెలియజేశారు.

# బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీక

నాగర్ కర్నూల్ లో పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సభలో మంత్రి జూపల్లి: బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని బీసీలు ఆత్మగౌరవంతో బతకాలని పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గౌడ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. అనంతరం సభలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ... సీయం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని, సంక్షేమ పథకాల అమలులో రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తున్నదని తెలిపారు. గీత కార్మికులు ప్రమాదాల భారిన పడకుండా కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గీత వృత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వ బంజరు స్థలాలలో తాటి, ఈత చెట్ల పెంపకానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఎక్కడికో వెళ్లి గీయకుండా గౌడన్నలకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో చెరువు కట్టల మీదనే ఈత చెట్లు నాటుతామని, వాటిని కాపాడుకునే బాధ్యత సొసైటీలకే ఉన్నదన్నారు. గౌడన్నల సంక్షేమం కోసం తనవంతుగా ఆహర్నిషలు కృషి చేస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దామోదర్ రెడ్డి, గోరటి వెంకన్న, ఎమ్మెల్యేలు



రాజేష్ రెడ్డి, డా.వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, తెలంగాణ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మల్లయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్య ప్రతాప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు రెయిన్ అలర్ట్

- మూడ్రోజుల పాటు వర్షాలు
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- ఈ జిల్లాలకు హెచ్చరికలు

తెలంగాణలో మరో మూడు రోజులు, ఏపీలో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని ఇరు రాష్ట్రాల వాతావరణ శాఖలు వెల్లడించాయి. పగటివేళంతా ముసురు వానలు కురుస్తుండగా రాత్రిళ్లు మాత్రం దంచికొడుతున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మరోవైపు గోదావరి, కృష్ణా నదులు వరద నీటితో ఉరకలెత్తుతున్నాయి. కాగా భద్రాచలంలో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత రెండ్రోజులుగా రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. పగటివేళంతా ముసురు వానలు కురుస్తుండగా రాత్రిళ్లు మాత్రం వానలు దంచికొడుతున్నాయి. దీంతో చెరువులు, జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. అయితే ఇప్పట్లో వానలు తగ్గేలా కనిపించటం లేదు. రాష్ట్రంలో మరో మూడ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతవారణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రాగల మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయన్నారు. నేడు పది జిల్లాల్లో భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాది కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, మంచిర్యాల, ములుగు, వరంగల్ జిల్లాల్లో వర్షాలకు ఛాన్స్ ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపుల కూడా ఉంటాయన్నారు. అలాగే బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు చెప్పారు. గంటకు 30కి.మీ నుంచి 40కి.మీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయన్నారు. ప్రస్తుతం చిలికా సరస్సు వద్ద కేంద్రీకృతమైన వాయుగుండం అల్పపీడనంగా బలహీనపడింది. ఈ అల్పపీడనం వాయువ్య దిశలో కదిలి ఒడిశా-ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమై ఉంది. రానున్న 12 గంటల్లో ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో అల్పపీడనంగా బలహీనపడే అవకాశముందని హైదరాబాద్ వాతవరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

# కేంద్రమంత్రికి సీఎం రేవంత్ స్పెషల్ రిక్వెస్ట్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రకటించిన తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇవ్వగా.. అధికారంలోకి రాగానే పలు గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేశారు. అందులో రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం కూడా ఒకటి. మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఈ స్కీంను తెలంగాణలోని పేద ప్రజలకు అందిస్తున్నారు. ఈ పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి నేడు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరిని కలిశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంత్రితో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వం మహాలక్ష్మీ పథకంలో భాగంగా రాయితీపై రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రభుత్వం పక్కా అమలు చేసేందుకు కేంద్రం సహకారం కోరారు. గ్యాస్ సిలిండర్ కోసం ప్రభుత్వం వినియోగదారులకు అందిస్తున్న రాయితీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ చేసిన స్పెషల్ రిక్వెస్ట్‌కు కేంద్రమంత్రి పూరి సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రియాంక గాంధీతో రేవంత్ భేటీ..



కాగా, అంతకు ముందు కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్ మున్షితో కలిసి ప్రియాంకను కలిశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయగా.. ఈ మేరకు వరంగల్‌లో భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తుంది. ఈ క్రమంలో వరంగల్ సభకు ఏఐసీసీ అగ్రనేతలను ఆహ్వానించాలని తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయించింది. అందులో భాగంగా ప్రియాంకతో వారు భేటీ అయ్యారు. సభకు రావాలని ఆమెను ఆహ్వానించారు. అగ్రనేతలు ఖర్గే, రాహుల్ గాంధీని కూడా రేవంత్ రెడ్డి నేడు కలవనున్నారు. వారిని కలిసిన తర్వాత రాష్ట్రానికి సీఎం తిరుగు పయనం కానున్నారు.

# 'సున్నితత్వానికి నా మనసులో స్థానం లేదు'

సీనియర్ ఐఏఎస్ అధికారిణి, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి స్మితా సబర్వాల్ ఏ మాత్రం వెనక్కి తగ్గటం లేదు. 'సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో దివ్యాంగ కోటా ఎందుకు?' అని ఆదివారం (జులై 21) ట్విట్టర్‌లో ఆమె పోస్టు పెట్టారు. అయితే ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సోషల్ మీడియాలో ఆమెపై నెటిజన్లు విమర్శలు గుప్పించారు. కొందరు ఆమెను సమర్థిస్తుండగా.. మరికొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె ఏ మాత్రం తగ్గకుండా మరో ట్వీట్ చేశారు. తాను నిన్న చేసిన కామెంట్లను సమర్థించుకున్నారు. ఐపీఎస్, ఐఎఫ్ఓఎస్‌తో పాటు డిఫెన్స్ వంటి కొన్ని రంగాల్లో వికలాంగుల కోటా ఇప్పటికీ ఎందుకు అమలు చేయబడలేదో తనను ప్రశ్నిస్తున్నవారు చెప్పాలన్నారు. ఐపీఎస్, ఐఎఫ్ఓఎస్‌లలాగే ఐఏఎస్‌లు అని అన్నారు. ఇది కూడా పరిశీలించవలసిందిగా తాను హక్కుల కార్యకర్తలను అభ్యర్థిస్తున్నానని పేర్కొన్నారు. తన మనసులో సున్నితత్వానికి స్థానం లేదని మరోసారి ట్వీట్ చేశారు. కాగా, స్మితా సబర్వాల్ ట్వీట్లపై సివిల్స్ ర్యాంకర్, మెంటార్ బాలలత స్పందించారు. అంగవైకల్యం ఉన్నవారి గురించి మాట్లాడటానికి స్మితా సభర్వాల్‌కు ఉన్న అర్హత ఏంటో చెప్పాలన్నారు. జ్యుడిషియరీ, పార్లమెంటరీ వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకు ఆమె వ్యతిరేకంగా మాట్లాడుతుందన్నారు. అసలు ఫీల్డ్‌లో పరిగెత్తుతూ స్మితా సభర్వాల్ ఎంతకాలం పనిచేసిందో చెప్పాలన్నారు. వివక్షకు గురవుతున్న వికలాంగులను స్మితా సభర్వాల్ మాటలు మరింత కుంగదీశాయని ఆవేదన వ్యక్తం చేశారు స్మితా తన మాటలు వ్యక్తిగతంగా మాట్లాడుతుందా.. లేక ప్రభుత్వం తరపున మాట్లాడుతుందా అనేది తేల్చాలి. కోడ్ ఆఫ్ కండక్ట్, సివిల్ సర్వీసెస్ క్రమశిక్షణ రాహిత్యం కింద స్మితా సభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అంగవైకల్యం ఉన్న మాజీ జైపాల్ రెడ్డి ఉత్తమ పార్లమెంటరీ సాధించారని గుర్తు చేసారు. స్టీఫెన్ హాకింగ్, సుధాచంద్రన్ వంటి మేధావులు అంగవైకల్యం జయించారన్నారు. అంగవైకల్యంతో పద్మశ్రీ, పద్మ భూషన్ అవార్డులు తీసుకున్నవారు కూడా ఉన్నారన్నారు. కేసీఆర్ హయాంలో ఎ౯దేళ్ల పాటు సీఎంవోలో పనిచేసి కనీసం అడ్మినిస్ట్రేషన్‌పై అవగాహన లేకుండా మాట్లాడటం బాధాకారమన్నారు. ఇప్పుడైనా తాను సివిల్స్ పరీక్ష రాస్తానని.. తనకన్నా ఎక్కువ మార్కులు సాధించాలని స్మితాకు సవాల్ విసిరారు. 24 గంటల్లో స్మితా సభర్వాల్ తన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేపటిలోగా ప్రభుత్వం ఈ అంశంపై రియాక్ట్ అవ్వకపోతే ట్యాంక్‌బండ్‌పై నిరసన దీక్ష చేపడుతామని హెచ్చరించారు.

# కవిత బెయిల్ కేసు విచారణ ఆగస్టు 5కు వాయిదా

కీలకమైన అంశాన్ని బెయిల్ పిటిషన్‌లో పొందుపరుస్తూ డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాలని కోరారు. నిర్దేశిత 60 రోజుల గడువులో పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయడంలో సీబీఐ విఫలం అయ్యిందంటూ కవిత తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ కోర్టు మరోసారి వాయిదా వేసింది. దీంతో మరికొంత కాలం కవిత జైలులోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# నూతన న్యాయ చట్టాలపై ప్రభుత్వ వైఖరి చెప్పాలి

హైదరాబాద్: దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాలపైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి వెల్లడించాలి అని బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. వివిధ వర్గాల నుంచి కొత్త న్యాయ చట్టాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధనలు, సెక్షన్లు ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా, వ్యక్తి స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని, నూతన చట్టాల్లో పేర్కొన్న అనేక సెక్షన్ల వల్ల రాష్ట్రంలో పోలీస్ రాజ్యాన్ని తీసుకువచ్చే ప్రమాదం ఉన్నదని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక ముఖ్యమంత్రులు ఈ చట్టాల అమలును వ్యతిరేకిస్తున్నారని, నూతన చట్టాలపైన విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో వీటిపైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, ఇక్కడి కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలకు దశాబ్దాలుగా కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న తెలంగాణ గడ్డపైన నిరంకుశ, నియంతృత్వ నూతన క్రిమినల్ చట్టాలను ఇక్కడ యథాతథంగా అమలు చేయడమే రాష్ట్ర సర్కారు లక్ష్యమా? లేక తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా సవరణలు తీసుకొస్తారా అనే విషయాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టం చేయాలని లేఖలో డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రేవంత్ సర్కారు వెంటనే తన నిర్ణయాన్ని ప్రకటించాలని, నూతన చట్టాల్లో ఉన్న నియంతృత్వ పూరిత సెక్షన్లను సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి వెంటనే లేఖ రాయాలని కోరారు. దీంతో పాటు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రం తరపున ఒక తీర్మానాన్ని కేంద్రానికి పంపించాలని, లేకుంటే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిరంకుశ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా పరిగణిస్తారని గుర్తుంచుకోవాలి అని కేటీఆర్ సూచించారు.

# రెండో విడత రుణమాఫీకి సిద్ధంగా ఉన్నాం

రూపాయలు విడుదల చేశామన్నారు. వీటిలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా RBI నుంచి అందిన సమాచారం మేరకు 11.32 లక్షల కుటుంబాలకు 6014 కోట్ల రూపాయలు జమ కావడం జరిగిందని, కొన్ని సాంకేతిక కారణాలతో 17,877 ఖాతాలకు చెందిన 84.94 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లలో జమ కాలేదన్నారు. RBI వారు సూచించిన వివరాల ప్రకారం అట్టి రైతుల ఖాతాలలో పేర్కొన్న సాంకేతిక సమస్యలను సరిచేసి, RBI నుండి నిధులు వెనక్కి రాగానే తిరిగి ఆయా ఖాతాలకు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వాణిజ్య బ్యాంకులకు అనుసంధానం చేయబడిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (సీడెడ్ సంఘాలు)కు సంబంధించి మిగిలిన కొన్ని రుణఖాతాల (15,781) తనిఖీ నేటితో పూర్తవుతుందని, పూర్తయిన వెంటనే ఆ ఖాతాలకు కూడా రుణమాఫీ నిధులు విడుదల చేయడం జరుగుతుందని మంత్రిగారు పేర్కొన్నారు.



Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net